www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 205 సోమవారం, ఏప్రిల్ 20, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400


## జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి: చంద్రబాబు



**అమరావతి,ఏప్రిల్ 19:** భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యుత్ భారం తగ్గితే ఆ నిధులను ఇతర కార్యక్రమాలకు వాడవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జలధార-హారతి కార్యక్రమంపై చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ జరిపారు. క్షేత్రస్థాయిలో జలధార-జలహారతి పనులను సిఎంకు అధికారులు వివరించారు. 'జలధార' కు అన్నమయ్య కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించారు. జలధార కింద అన్ని ఆలయాల

మిగతా2లో...

## నేడే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ..



**హైదరాబాద్, ఏప్రిల్ 19:**యావత్ తెలంగాణ ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'కు సర్వం సిద్దమైంది. కాంగ్రెస్‌ను వీడి కారెక్కుతున్న సీనియర్ నేత జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించే ఘట్టానికి సభా ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు(సోమవారం) సాయంత్రం 4:45 గంటలకు ఎర్రవల్లి నివాసం నుండి హెలికాప్టర్‌లో కేసీఆర్ జగిత్యాలకు బయలుదేరుతారు.జగిత్యాల కలెక్టరేట్ వద్ద ఉన్న హెలిప్యాడ్‌లో దిగి, అక్కడి నుండి నేరుగా కేసీఆర్ పార్టీ కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య నాయకులతో గులాబీ బాస్ కీలక భేటీ నిర్వహిస్తారు. పార్టీ కార్యాలయం నుంచి సాయంత్రం 6 గంటలకు

మిగతా2లో...



## తుది ఒప్పందానికి బహుదూరం

### - అమెరికాతో చర్చలపై ఇరాన్

**టెహ్రాన్, ఏప్రిల్ 19:** అమెరికా, ఇరాన్ చర్చల్లో కొంత పురోగతి సాధించాయని, అయితే ఒక ఒప్పందానికి రావడానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉందని ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్, ప్రధాన సంధానకర్త మొహమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ శనివారం ప్రభుత్వ టెలివిజన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఇరాన్ ఓడరేవులపై అమెరికా నావికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్న

మిగతా2లో...

# ఆ ఇద్దరి పేర్లూ ఆమోదించండి

● గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై సీఎం రేవంత్‌రెడ్డి ● లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ సందర్భంగా విజ్ఞప్తి



**హైదరాబాద్,ఏప్రిల్ 19:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా మంత్రి అజహరుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్ పేర్లను ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి... రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కోరారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి విన్నవించారు. ప్రస్తుతం అసెంబ్లీ, మండలి.. ఏ సభలోనూ అజహరుద్దీన్ సభ్యుడిగా లేరు. ఈ నేపథ్యంలో ఆయన పేరును వెంటనే ఆమోదించాలని సీఎం... గవర్నర్‌కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఆయన మంత్రి పదవిని చేపట్టి ఈ నెలాఖరుకు ఆర్నెల్లు పూర్తవుతుంది. నిబంధనల ప్రకారం మంత్రి పదవి చేపట్టిన ఆరు నెలల్లోపే ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నుకోబడాలి లేదంటే నియమించబడాలి. కానీ అజహరుద్దీన్ విషయంలో ఈ రెండూ జరగలేదు. అందువల్లే సీఎం అత్యవసరంగా గవర్నర్‌తో భేటీ అయినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

మిగతా2లో...



## వైఫల్యం మీదే.. దిగిపోండి

### ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై విపక్షాల ఆగ్రహం

### ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 19:** చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ(131వ సవరణ) బిల్లు లోక్‌సభలో వీగిపోయిన దరిమిలా ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం కొత్త రాజకీయ వివాదానికి దారి తీసింది. అధికారిక జాతీయ ప్రసంగాన్ని ప్రధాని మోదీ పక్షపాత రాజకీయ ప్రసారంగా మార్చివేశారని పలువురు విపక్ష నేతలు ఆరోపించారు. తామేమీ తప్పులు చేయలేదని.. బీజేపీ ప్రభుత్వమే తప్పులు చేసిందన్నారు.

మిగతా2లో...

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

### 18 మంది మృతి, ఆరుగురికి గాయాలు



2లో

### నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు

# కృతజ్ఞతలు : పవన్ కల్యాణ్



**అమరావతి, ఏప్రిల్ 19:**తాను క్రమంగా కోలుకుంటున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శనివారం ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. సర్జరీ విజయవంతమైందని, తన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులతోపాటు యావత్ ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. పలువురు నేతల ట్వీట్లకు స్పందిస్తూ.. తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై

మిగతా2లో...

### ఉత్తరం, దక్షిణం పేరిట

# విభజించే కుట్ర

- మహిళలను వంచించిన కాంగ్రెస్ కూటమి
- ఈ నెల 17 మహిళల చరిత్రలో చీకటి రోజు
- బిల్లు వీగిపోతే ఇండి కూటమి సంబురాలు
- కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే మండిపాటు



2లో



## హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..

### - వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

**హైదరాబాద్, ఏప్రిల్ 19:**హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ , పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లపడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురుస్తోంది. కుత్బుల్లాపూర్ పరిసరాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది.సికింద్రాబాద్ బోయిన్ పల్లి పరిసర ప్రాంతాలలో వడగళ్ల వర్షం కురిసింది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన

మిగతా2లో...

## ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి



2లో

- ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారు
- కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారు
- బూర్జువా పార్టీలను వదిలి జాగృతిలో చేరండి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతిలో చేరిన బోథ్ మాజీ ఎంఎల్ఎ రాథోడ్ బాపూరావు

## రేవంత్ మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ : హరీష్ రావు



**హైదరాబాద్, ఏప్రిల్ 19:** సిఎం రేవంత్ రెడ్డి పోవాలి.. 4 కోట్ల తెలంగాణ ప్రజలు మాజీ సిఎం కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. రేవంత్ మొనగాడు కాదు..మోసగాడని ప్రజలందరికీ అర్థమైందని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ..క్వింటాలు మీద 7 క్వింటాళ్ల తరుగు పెట్టి గోసపెడుతున్నారని రైతులు అంటున్నారని, వడ్లు కొనడం లేదని..5 కిలోల తరుగు పెడుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో ముడుపులు కట్టడం..కుర్చీ కాపాడుకోవడం రేవంత్ రెడ్డి చేసేదని, రేవంత్ మాటలకు

మిగతా2లో...

# ఆ ఇద్దరి పేర్లూ ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)

కె.రామకృష్ణారావు కూడా ఇదే విషయాన్ని గవర్నర్ వద్ద ప్రస్తావించారు. ఒకవేళ సీఎం చేసిన విజ్ఞప్తిని గవర్నర్ తోసిపుచ్చితే ఈనెల 30 తర్వాత అజహరుద్దీన్ తన మంత్రి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. శు క్లాతో భేటీ సందర్భంగా విద్యారంగానికి సంబంధించిన వివిధ అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించినట్టు సీఎంవో పేర్కొంది. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని గవర్నర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందుకు సంబంధించి విద్యార్థులతో ప్రమాణం చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లోక్ భవన్ ఆధ్వర్యంలో జూన్ 12న ఎల్బీస్టేడియంలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల సమయంలోనే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామనే విధంగా విద్యార్థుల నుంచి ప్రమాణపత్రం తీసుకోవాలని గవర్నర్ కోరారు. ఆయన చేసిన సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటామని సీఎం తెలిపారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉత్తరం, దక్షిణం పేరిట విభజించే కుట్ర

**హైదరాబాద్,ఏప్రిల్ 19:** ఈ నెల 17వ తేదీ దేశ మహిళల చరిత్రలో ఒక చీకటి రోజుగా, బ్లాక్ డేగా మిగిలిపోతుందని, ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలోని ఇండియా అలయన్స్ దేశంలోని మహిళలతో పాటు మొత్తం దక్షిణ భారత దేశాన్ని మోసం చేసిందని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే మండిపడ్డారు. మహిళలు చిరకాలంగా కోరుకుంటున్న 33 శాతం రిజర్వేషన్ బిల్లుతో పాటు, దక్షిణ దేశ రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లును తీసుకునివచ్చిందని ఆమె ఆదివారం నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గుర్తు చేశారు. జనాభా నియంత్రణ పాటిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు భవిష్యత్తులో జనగణన తర్వాత అన్యాయం జరగకుండా రక్షణ కల్పించడమే ప్రధాని నరేంద్ర మోడీ ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు. అయితే లోక్‌సభలో ఈ బిల్లులు విఫలమైనప్పుడు కాంగ్రెస్, ఇండీ అలయెన్స్ పార్టీల నాయకులు దేశ ప్రయోజనాలను మరిచి, ఆ వైఫల్యాన్ని పండుగలా జరుపుకున్నారని వారి నవ్వులు, హగ్‌లు దేశాన్ని ఉత్తర-దక్షిణిగా విభజించే కుట్రకు నిదర్శనమని కేంద్ర మంత్రి శోభ మండిపడ్డారు.దక్షిణ భారతానికి న్యాయం చేసే ఉద్దేశంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచుతామని, కేవలం ఒక గంట సమయం ఇస్తే కొత్త బిల్లును తీసుకుని వస్తామని ప్రతిపాదించినప్పటికీ, కాంగ్రెస్, ఇండీ అలయన్స్ పార్టీలు దాన్ని తిరస్కరించాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తమ రాజకీయ లాభాల కోసం, భవిష్యత్తులో ప్రాంతీయ విభేదాలను మరింత పెంచేలా వారు వ్యవహరించారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత పదేళ్లుగా మహిళా సాధికారతకు పెద్ద పీట వేశామని విద్య, స్కాలర్‌షిప్‌లు, బీమా పథకాలతో పాటు ముద్ర లోన్లలో 60 శాతం, ఎంఎస్ఎంఇ సబ్సిడీల్లో 53 శాతం మహిళలకే అందించామని పేర్కొన్నారు. ప్రధానిగా ఎబి వాజపేయి ఉన్నప్పుడు స్వయం సహాయక సంఘాల ఆలోచనను విస్తరించి, ఇప్పుడు 3 కోట్లకు పైగా మహిళలను 'లఖ్ పతి దీదీలు'గా తీర్చిదిద్దిన ఘనత తమ ప్రభుత్వానిదేనని, మహిళ చేతిలో డబ్బు ఉంటే కుటుంబానికి, దేశానికి మేలు జరుగుతుందని ఆమె అన్నారు. నేటి మహిళలు రక్షణ రంగంలో ఫైటర్ జెట్‌లు నడుపుతూ దేశానికి సేవ చేస్తున్నారని, అయినప్పటికీ రాజకీయాల్లో వారికి సరైన అవకాశాలు రాకుండా కాంగ్రెస్ వంటి పార్టీలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో ముద్ర లోన్లలో 63-64 శాతం మహిళలకే దక్కాయని, ఎంఎస్ఎంఈ సబ్సిడీలు 53 శాతానికి పైగా మహిళలు పొందారని స్పష్టం చేశారు. కర్నాటక కోస్టల్ ప్రాంతంలోని మత్స్యకార మహిళల జీవనశైలిని ఉదాహరణగా చూపుతూ, మహిళల చేతిలో ఆర్థిక శక్తి ఉంటే నిర్ణయాధికారం ఎలా మారుతుందో ఆమె వివరించారు. కాంగ్రెస్‌లో వారసత్వ రాజకీయాలు కాంగ్రెస్‌లో మహిళలకు అవకాశం అంటే అది కేవలం ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీ వంటి ఒకే కుటుంబానికి పరిమితమని విమర్శించారు. దేశంలోని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళలలో సీట్లు పెంచే ప్రతిపాదనను అడ్డుకోవడం ద్వారా ఇండియా కూటమి దక్షిణ భారతాన్ని మోసం చేసిందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన వల్ల తెలంగాణలో ఎంపీ సీట్లు 17 నుండి 26కు, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుండి 38కి పెరుగుతాయని, ఈ ప్రయోజనాన్ని ఇండీ కూటమి అడ్డుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకత్వం గురించి మాట్లాడుతూ, ఆ పార్టీలో కేవలం 'ఖాన్దాన్' (వారసత్వ) రాజకీయాలే నడుస్తాయని, జార్కిహోళి కుమార్తెకు టికెట్ ఇవ్వడాన్ని ఆమె ఉదహరించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో తనను తాను 'జాదూగర్' (మాంత్రికుడు) అని సంబోధించుకుంటూ అపరిపక్వంగా ప్రవర్తించారని ఆమె విమర్శించారు.సిఎంపై నిప్పులు చెరిగిన శోభ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రజలకు చేసిన అన్యాయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె నిప్పులు చెరిగారు. గత ఎన్నికల సమయంలో మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్ల పెంపు, పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం వంటి ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. చివరగా తెలంగాణ ముఖ్యమంత్రి కేవలం హైకమాండ్‌ను సంతోషపెట్టడానికే ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, హామీల అమలులో విఫలమై రాష్ట్ర ప్రజలను 'పిక్ పాకెట్' చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, ఎంపీ డికె అరుణ పాల్గొన్నారు.

# ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి

**హైదరాబాద్, ఏప్రిల్ 19:** ప్రజలకు సేవ చేసేందుకు అడ్డంకిగా ఉన్న బూర్జువా పార్టీలను వదిలేసి కొత్త రాజకీయ శక్తిగా రాబోతున్న జాగృతిలో చేరాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారని చెప్పారు. బోథ్ మాజీ ఎంఎల్ఎ, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు ఆదివారం తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు.కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్‌కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తు చేసుకున్నారు. వాన పడితే ఆదివాసీ గూడాలు, మన్నెం జ్వర పీడితులతో నిండి ఉండేదని..

ఆ పరిస్థితి నుంచి మార్పు రావాలనే తెలంగాణ సాధించుకోవాలని అందరం ఐక్యంగా ఉద్యమించామని గుర్తు చేశారు. ఏ స్పిరిట్ తో రాష్ట్ర సాధన కోసం ఉద్యమించామో ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అదే స్ఫూర్తితో పని చేయాల్సి ఉందన్నారు. రాథోడ్ బాపూరావు ఉద్యోగాన్ని వదులుకుని తెలంగాణ ఉద్యమంలో పని చేశారని చెప్పారు. ఆయన తెలంగాణ జాగృతి నుంచే బిఆర్ఎస్‌లో చేరి రెండు సార్లు ఎంఎల్ఎ అయ్యారని.. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే పార్టీలో చేరుతున్నారని తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా నుంచి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సహా పలువురు నాయకులు జాగృతిలో చేరారని అన్నారు.ఆదివాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి జనగణనలో ఆదావాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆదివాసీ కాన్‌స్టిట్యూషన్ రైట్స్ అండ్ కల్చరల్ ప్రొటెక్షన్ జెఎసి జాతీయ అధ్యక్షుడు, ఖమ్మం జెడ్పి మాజీ చైర్మన్, మాజీ ఎంఎల్ఎ చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జెఎసి నాయకులు ఆదివారం జాగృతి కార్యాలయంలో కవితతో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చందా లింగయ్య దొర ఈ సందర్భంగా వివరించారు. కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెసా చట్టానికి తూట్లు పొడుస్తూ ఆదివాసీల హక్కులను హరిస్తోందని అన్నారు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లలో ఆదివాసీలకు ఉన్న రక్షణలను తొలగిస్తోందని పేర్కొన్నారు.

# హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..

(మొదటి పేజీ తరువాయి)

వర్షం కురిసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని వివిధ ప్రాంతాల్లో వడగండ్ల వాన కురుస్తోంది.కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్‌టీయూ , నిజాంపేట్, కేపీహెచ్‌బీకాలనీ, ప్రగతి నగర్ బాచుపల్లి తదితర ప్రాంతాల్లో సాయంత్రం అకస్మాత్తుగా వడగళ్ల వాన కురిసింది. వేడి వాతావరణం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా గాలివానతో పాటు వడగళ్ల వర్షం పడటంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు.ఈ వర్షం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉరుములు, గాలులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు సంభవిస్తున్నాయని, వచ్చే కొన్ని గంటలు కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చింతల్, పద్మనగర్‌లో గాలి వాన ధాటికి వేర్లతో సహా భారీ వృక్షం కూలింది. చెట్టు దాటికి రెండు కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పలు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో రహదారులపైకి వాన నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లోనూ భారీవర్షమే పడింది. కొన్నాళ్లుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న నగరవాసులకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. ఉక్కపోతతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాతావరణం చల్లబడి ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రజలు స్వాంతన పొందారు.

# రేవంత్ మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ : హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ..చేతలకు తక్కువని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్ బిసిలో మృతదేహాలను బయటకు తీయని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వమని, రైతుబంధు రూ.15 వేలు, బోనస్ ఇస్తామన్నారని ఇచ్చారా? అని ప్రశ్నించారు.రైతు డిక్లరేషన్ పై రాహుల్ గాంధీ పెదవి మూసుకున్నారని, రుణమాఫీపై మొదటి సంతకం అన్నారని.. దేవుళ్లపై భద్రాద్రి రాములు, యాదాద్రి లక్ష్మినర్సింహ స్వామి, మెదక్ చర్చిలపై ఒట్టు పెట్టారని మండిపడ్డారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పారని, బ్యాంకుల అకౌంట్లు విలీనం కాకుండా రైతులకు రుణమాఫీలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ మాటలు నమ్మి డబ్బులు కట్టి మోసపోయారని, అసెంబ్లీలో రుణమాఫీపై నిలదీస్తే అయిందని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ వచ్చాక 4 రైతుబంధు వచ్చాయని..ఒక్క రైతుబంధే వేశారని.. రెండు విడతల రైతుబంధు ఎగ్గొట్టారని, గత యాసంగికి ఇవ్వలేదని హరీష్ రావు దుయ్యబట్టారు.

# కేసుల భయంతో బానిసలా బతుకాలా..?..

**- సోదరుడు జగన్‌పై వైఎస్ షర్మిల విమర్శలు**



**అమరావతి, ఏప్రిల్ 19:** దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని, బీజేపీతో పెట్టుకున్న అక్రమ పొత్తు తేటతెల్లమైందని ఆయన సోదరి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విపక్షం ముసుగులో ఉన్న వైఎస్సార్సీపీ సైతం ఆర్ఎస్ఎస్ పక్షమేనని నిజ నిర్ధారణ జరిగిందని అన్నారు. బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు ఏం సాధించాయి..? అని వైసీపీ అధినేత జగన్ ప్రశ్నించడంపై ఆమె స్పందించారు. టీడీపీ, జనసేనలను మించి మోదీని ఇంతలా మోయాలా..? మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే ముఖ్యమా..? అని ప్రశ్నించారు.అక్రమ డీ లిమిటేషన్ బిల్లుపై ఎన్‌డీఏ పక్షాన నిలబడ్డందుకు జగన్ సిగ్గుపడాలని షర్మిల అన్నారు.

# జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

పుష్కరిణిల్లో నీరు నింపాలని, అర్బన్ మండలాల్లో నోడల్ అధికారులుపర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. నీటి సంరక్షణలో అన్నయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలు కావాలని, జలధార-జలహారతిలో ప్రజలను భాగస్వాములు చేయాలని చంద్రబాబు పేర్కొన్నారు.

# నేడే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ..

(మొదటి పేజీ తరువాయి)

భారీ ర్యాలీగా కేసీఆర్ సభా ప్రాంగణానికి వెళ్తారు. అనంతరం జీవన్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తారు.

# తుది ఒప్పందానికి బహుదూరం

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో పదేపదే విశ్వాస ఉల్లంఘనలు జరుగుతున్నాయని పేర్కొంటూ శనివారం హొర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనికి ముందు హొర్ముజ్ జలసంధి గుండా సురక్షితంగా ప్రయాణించడానికి నౌకలు రుసుము చెల్లించాలని ఇరాన్ ఒత్తిడి చేసింది. రుసుము చెల్లించే నౌకలకు చెల్లించని వాటి కంటే ప్రాధాన్యత ఉంటుందని ఒక సీనియర్ ఇరాన్ అధికారి సీఎన్ఎన్‌కి తెలిపారు.ఈ చర్య అమెరికాతో చర్చలను క్లిష్టతరం చేసినప్పటికీ హొర్ముజ్ జలసంధిలోని పరిస్థితిని ఘాలిబాఫ్ ఇరాన్‌కు ఒక వ్యూహాత్మక విజయంగా అభివర్ణించారు. శత్రువును మేము నాశనం చేయలేదు. వారి వద్ద ఇప్పటికీ డబ్బు, ఆయుధాలు ఉన్నాయి. కాని వ్యూహాత్మకంగా మా చేతిలో వారు ఓటమి పాలయ్యారు అని ఘాలిబాఫ్ వ్యాఖ్యానించారు. చర్చలు కొనసాగుతున్నప్పటికీ కీలకమైన విభేదాలు ఇంకా పరిష్కారం కాలేదని, అందువల్ల ఏదైనా పురోగతి సాధించడానికి ఇంకా చాలా సమయం పడుతుందని ఆయన సూచించారు. చర్చల్లో చాలా అంతరాలు ఉన్నాయని, తుది షరతులపై చర్చించే దశకు ఇరు పక్షాలు ఇంకా చేరుకోలేదని ఆయన చెప్పారు.**మా అణు హక్కులను కాదనడానికి ట్రంప్ ఎవరు?** ఇరాన్ అణు హక్కులను నిరాకరించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అదివారం స్పష్టం చేశారు. సమీపిస్తున్న కాల్పుల విరమణ గడువుకు ముందు అమెరికా, ఇరాన్ మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మేం అణు హక్కులను వినియోగించుకోకూడదని ట్రంప్ ఆదేశిస్తున్నారు. అది ఏ నేరానికి అనేది చెప్పడం లేదు. ఒక దేశం హక్కులను హరించడానికి ఆయన ఎవరు? అని జెష్కియన్ అన్నట్లు ఐఎస్ఎన్ఏ వార్తా సంస్థ పేర్కొంది.

# వైఫల్యం మీదే.. దిగిపోండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించని ఆ పార్టీ అధికారంలోంచి దిగిపోవాలని వారు డిమాండ్ చేశారు. గత 12 ఏండ్లుగా చెప్పుకోదగ్గదేమీ సాధించలేక, నిరాశ నిస్పృహలకు లోనైన మోదీ జాతిని ఉద్దేశించి చేసే అధికారిక ప్రసంగాన్ని బురద జల్లుడు, పచ్చి అబద్ధాలతో నిండిన రాజకీయ ప్రసంగంగా మార్చారని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే విమర్శించారు.తృణమూల్ అధినాయకురాలు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందిస్తూ.. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) ప్రక్రియ, మహిళా రిజర్వేషన్లపై ప్రధాని ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ఆమోదింపచేయడంలో విఫలమైన కారణంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించలేదనే విషయం స్పష్టమైందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. అందువల్ల కేంద్రంలో అధికారంలో కొనసాగే హక్కు ఆ కూటమికి లేదన్నారు. ప్రధాని తన ప్రసంగం ద్వారా అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని సీపీఐ ఎంపీ పీ సంతోష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆదివారం లేఖ రాశారు. దీనిపై ఈసీఐ వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. దూరదర్శన్, సంసద్ టీవీ వంటి ప్రజా వేదికలపై ఆ ప్రసంగాన్ని ప్రసారం చేయడం ప్రభుత్వ వనరుల దుర్వినియోగానికి పాల్పడడమేనని ఆయన ఆరోపించారు.

# బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

**విరుధునగర్, ఏప్రిల్ 19:** తమిళనాడులోని విరుధునగర్ జిల్లా కట్టనర్‌పట్టి గ్రామంలో ఆదివారం ఓ బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 18 మంది మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఫ్యాక్టరీ లోపల ఫ్యాన్సీ టపాసులకు గొలుసులు అతికించడంలో 30 మంది కార్మికులు నిమగ్నమై ఉన్న సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు తెలిసింది. పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కూలిపోయింది. గోవిందపల్లూరుకు చెందిన ముత్తు మాణిక్కం అనే వ్యక్తి ఈ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పేలుడుతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొన్నది.సహాయక చర్యల కోసం అత్యవసర బృందాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. క్షతగాత్రులను వెంటనే విరుధునగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాగా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

# నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు : పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా కోలుకుంటున్నారని చిరంజీవి చెప్పారు. వైద్యుల సూచన మేరకు సాధారణ కార్యకలాపాల్లోకి తిరిగి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చునని తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 'మీ అందరి ప్రేమకు, ప్రార్థనలకు ధన్యవాదాలు' అని చెప్పారు. దీనికి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. 'ధన్యవాదాలు అన్నయ్య. మీ ప్రేమ, ఆశీస్సులు, నిరంతర సంరక్షణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మాటలు వెచ్చదనాన్ని, రక్షణను, బలాన్ని ఇస్తాయి. మీ ఆశీస్సులతో త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజాసేవకు వస్తాను' అని బదులిచ్చారు.మరో సోదరుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మన ప్రియతమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతమైందని, ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, నూతన శక్తితో తిరిగి వస్తారని పేర్కొన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనమందరం ప్రార్థిద్దామని పోస్ట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దీనికి పవన్ స్పందిస్తూ.. నా ఆరోగ్యం కోసం మీరు తెలిపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు వైఎస్ జగన్ గారూ.. నేను క్రమంగా కోలుకుంటున్నా అని పేర్కొంటున్నారు. మీ ఆదరణకు కృతజ్ఞుడను అని బదులిచ్చారు.అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నారాయణ, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పవన్ కల్యాణ్ కోలుకోవాలని తమ సందేశాల్లో పేర్కొన్నారు.

## దుండిగల్ పరిధిలో అంబేద్కర్ సందేశం... జైభీమ్ నినాదాలతో మార్మోగిన కార్యక్రమం......




**బాలానగర్ ఏప్రిల్ 20 ( పీపుల్స్ న్యూస్)ద:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మారుమూల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులను కలుసుకుని ప్రేరణాత్మక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ శిల్పి డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం, ఆయన ఆలోచనలు, సమాజానికి చేసిన అపార సేవలను యువతకు వివరించారు.అనంతరం విద్యార్థులు, యువకులకు అంబేద్కర్ భావజాలాన్ని పరిచయం చేసే పుస్తకాలను పంపిణీ చేసి, చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యమని పిలుపు నిచ్చారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా చైతన్యం పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కలమూరి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి చింతా నర్సింగ్ రావు, ముఖ్య సలహాదారులు నల్లా విల్సన్, సలహాదారులు మాదాసు నరసింహులు, మల్లిగారి లక్ష్మీనారాయణ,ఉపాధ్యక్షుడు మోతె బాలరాజు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు."విద్యతోనే విముక్తి -- అంబేద్కర్ మార్గమే మార్గదర్శకమని నాయకులు పేర్కొన్నారు

## సామాజిక సేవ కార్యకర్త ఆర్.ఎం.పి. షేక్ సాంద్ మియా కు ఘన సన్మానం.




**ఖమ్మం ,/ ఏప్రిల్ 19/(పీపుల్స్ న్యూస్ ):**లైఫ్ లైన్ ఫౌండేషన్ చేస్తున్నటువంటి నిస్వార్థ సేవా కార్యక్రమాలు అభినందనీయమని ఎండోకేర్ ఆస్పత్రి డాక్టర్ షేక్. ఫయాజ్ అన్నారు. ఆదివారం లైఫ్ లైన్ పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక 38వ డివిజన్ లోని లైఫ్ లైన్ ఫౌండేషన్ కార్యాలయంలో సామాజిక సేవా కార్యకర్త షేక్ సొందు మియా ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎండోకే ఆస్పత్రి డాక్టర్ షేక్. ఫయాజ్ మాట్లాడుతూ సామాజిక సేవ కార్యకర్తలకు లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం తలపెట్టడం అభినందనీయమన్నారు. ఇటువంటి కార్యక్రమానికి తనను ముఖ్యఅతిథిగా పిలవడం ఆనందంగా ఉందన్నారు.లైఫ్ లైన్ ఫౌండేషన్( ఖమ్మం ) ఆధ్వర్యంలో జిల్లాలో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజిక సేవ కార్యకర్తల వలే పలువురు సేవా దృక్పథంతో సేవా కార్యక్రమాలు తలపెట్టాలని కోరారు. సామాజిక సేవా కార్యకర్తలకు శాలువాలు కప్పి, సన్మానించి, మెమొంటులు అందజేసిన కార్యక్రమంలో లైఫ్ లైన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు షేక్. జానీ మియా తో పాటు షేక్. హసన్, బాబు సాహెబ్, ఖాసిం, ఆశ, అమీర్, శ్రీరామ్ గిరి , , మన్సూర్ అలీ, ఖదీర్, ఇమామ్,

## రామగుండం అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా కాంపల్లి



**గోదావరిఖని :**తెలంగాణ అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాతం ఆదేశాల మేరకు గోదావరిఖని ఎల్.బి నగర్‌కు చెందిన కాంపల్లి శ్రీనివాస్‌ను రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా ఆదివారం నియమించారు. కాంపల్లి శ్రీనివాస్ గత పది సంవత్సరాలుగా దళిత ఉద్యమాల్లో చురుకుగా పాల్గొంటున్నందున ఈ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలాగే పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ కుక్క చంద్రమౌళి చేతుల మీదుగా నియామక పత్రాన్ని కాంపల్లి శ్రీనివాస్‌కు అందజేశారు. అదే విధంగా తనను ఈ పదవిలో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల కాతం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుక్క చంద్రమౌళి అలాగే రాష్ట్ర నాయకత్వానికి, పెద్దపల్లి జిల్లా దళిత నాయకులకు కాంపల్లి శ్రీనివాస్ జై భీమ్ నినాదంతో కృతజ్ఞతలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**ఓదెల:** మండలం పొత్కపల్లి జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో 2000--2001 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజుల్ని గుర్తుచేసుకుంటూ ఆనందంగా గడిపారు. చదువు చెప్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. గత మధురస్మృతులను జ్ఞాపకం చేసుకుంటూ సమావేశం సందడిగా సాగింది. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో గురువులు బోధన చేస్తారని చెప్పారు. విద్యార్థి విఫలమైతే ముందుగా బాధపడేది గురువులేనని పేర్కొన్నారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు బొంగోని లింగయ్య, రాజయ్య, సత్యనారాయణ, మంజుల, నోముల శ్రీనివాస్ రెడ్డి, మారపెల్లి మొగిలయ్య, శ్రీధర్, వెంకటాచారి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి తదితరులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో ఆరోగ్య సేవలకు అండగా రక్తదానం -- ఉచిత పరీక్షలతో ప్రజల స్పందన.....

### -- మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

**బాలానగర్ ఏప్రిల్ 20 ( పీపుల్స్ న్యూస్)**



:సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక నగర్ ప్రాంతంలో ఆదివారం సేవా కార్యక్రమాలతో కళకళలాడింది. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా రక్తదాన శిబిరంతో పాటు ఉచిత రక్త పరీక్షా కేంద్రాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని లా విటా పోలి క్లినిక్ ఆధ్వర్యంలో సెంట్ థెరిసా హాస్పిటల్ సహకారంతో విజయ వంతంగా నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని బాలానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మరియు సినీ నటుడు రాంకీ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,"రక్తదానం అనేది మహాదానం... మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడగలదని పేర్కొన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బాలానగర్‌కు చెందిన అవెన్యూ డయాగ్నొస్టిక్ నిర్వాహకులు దీన నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల ను ప్రశంసిస్తూ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేయాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.ఎన్ హరి ప్రసాద్, డాక్టర్ బర్కత్ అలీ ఖాన్, డాక్టర్ పి. విజయ లక్ష్మి, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మనే గంగా పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈమేరకు స్థానిక నాయకులు మహమ్మద్ మతీన్, దేవులపల్లి కృష్ణమూర్తి, రామచంద్ర చారి, రిషి యాదవ్, సందీప్ గౌడ్, సోషల్ వర్కర్ మధులత, పీహెచ్ సీ సిస్టర్ రోహిణి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఉచిత ఈ రక్తదాన శిబిరంలో అనేక మంది యువత, బస్తీ స్థానికులు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేసి తమ సేవా భావాన్ని చాటుకున్నారు. "మీ ఒక్క రక్తదానం... ఎవరికో కొత్త జీవం" -- ఈ సందేశంతో కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

# కుక్క కాటుకు గురైన బాలుడికి విజయవంతమైన శస్త్ర చికిత్స

**పెద్దపల్లి జిల్లా :**అందుగులపల్లి గ్రామానికి చెందిన ఒక సంవత్సరం వయస్సు గల చిన్న బాలుడిని గ్రామంలో కుక్క తీవ్రంగా కరవడంతో కుటుంబ సభ్యులు వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వైద్యులు బాలుడిని చేర్చుకుని వెంటనే చికిత్స ప్రారంభించారు. బాలుడికి అవసరమైన ఏ ఆర్ వి ఇంజెక్షన్‌తో పాటు ఖరీదైన ఇమ్యునోగ్లోబులిన్ ఇంజెక్షన్ అందించారు. అనంతరం అన్ని పరీక్షలు నిర్వహించి, కుక్క కాటుతో వచ్చిన తీవ్ర గాయాలకు తగిన జాగ్రత్తలతో శస్త్ర చికిత్స చేశారు. ఈ శస్త్ర చికిత్సలో జనరల్ సర్జన్ డాక్టర్ కుమారస్వామి, అనస్థీషియా వైద్యుడు డాక్టర్ రామం పాల్గొన్నారు. చికిత్స అనంతరం బాలుడికి పూర్తి ఉపశమనం కలిగింది.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్,వైద్య బృందాన్ని అభినందించారు. బాలుడి తల్లిదండ్రులు కూడా ఆసుపత్రి




వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.
ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న నవజాత శిశు కేంద్రం, 2డి ఎకో, లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్సలు, యూరాలజీ, రూట్ కెనాల్ వంటి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో శానిటేషన్, వాష్‌రూమ్ శుభ్రత లేదా ఇతర సమస్యలపై ఎవరైనా డబ్బులు అడిగినా లేదా ఇబ్బందులు కలిగించినా నర్సింగ్ సూపరింటెండెంట్, ఆర్ఎంఓ లేదా సూపరింటెండెంట్‌ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. లేకపోతే ఫిర్యాదులను కంప్లైంట్ బాక్స్‌లో వేయవచ్చని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు ఉచితంగా అందుతున్నాయని, ఎవరికి లంచాలు ఇవ్వకూడదని తెలిపారు.

# మంథనిలో మట్టి మాఫియా దందా... రెవెన్యూ నిర్లక్ష్యంపై ఆగ్రహం

### -డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్...

**మంథని :** ప్రాంతంలో అక్రమ మట్టి తవ్వకాలు, రవాణా నియంత్రణ లేకుండా కొనసాగుతున్నాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనుమతులు లేకుండానే మట్టి మాఫియా పరిమితికి మించి ఎర్రమట్టిని తవ్వి తరలిస్తూ పర్యావరణానికి, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతి ఆదివారం రూట్లు మార్చుకుంటూ అక్రమ రవాణా కొనసాగిస్తున్న మాఫియా, గత వారం గాడుదల గండి సమీపంలోని అడవి ప్రాంతం నుంచి మట్టిని తరలించగా, ఈ వారం బిట్టుపల్లి, రచ్చపల్లి శివార్లలో తవ్వకాలు జరిపినట్లు సమాచారం.ఈ అక్రమ కార్యకలాపాలపై పత్రికల ద్వారా సమాచారం చేరినప్పటికీ రెవెన్యూ అధికారులు స్పందించకపోవడం పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు స్థానికంగా లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని మాఫియా ఆదివారం రోజుల్లో భారీగా మట్టిని తరలిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మంథనిలో పలు గ్రామాల్లో గృహ నిర్మాణాలు, ప్రభుత్వ పనుల కోసం రోజుకు వందల ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ ఒక్కో ట్రాక్టర్‌కు వెయ్యి నుంచి పన్నెండు వందల రూపాయల వరకు వసూలు



చేస్తున్నారని తెలుస్తోంది. ప్రభుత్వ భూముల నుంచే అనుమతులు లేకుండా మట్టిని తవ్వడం,తరలించడం జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారు లు చర్యలు తీసుకోకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. మండల తహసీల్దార్ కార్యాలయానికి సమీపంలోనే అక్రమ మట్టి దందా సాగుతున్నప్పటికీ అధికారులు స్పందించక పోవడం పై అసంతృప్తి వ్యక్తమవుతోంది.ఇప్పటికైనా అక్రమ మట్టి తవ్వకాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత ట్రాక్టర్లు, జెసిబిలను సీజ్ చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ డిమాండ్ చేస్తున్నారు.చర్యలు తీసుకోకపోతే జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# రైతు సమస్యలు పట్టించుకోరా ...

- ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఆందోళనకు గురవుతున్న పొద్దు తిరుగుడు రైతులు
- రాష్ట్ర వాటా కొనుగోలు చేయకపోవడంతో ఇబ్బంది పడుతున్న రైతన్నలు
- వెంటనే పొద్దు తిరుగుడు కొనుగోలు చేయాలి
- కొనుగోలు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చెపడుతాం
- మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి



**సిద్దిపేట :** రైతులు పంట పండించి మార్కెట్‌కు తీసుకువస్తే ప్రభుత్వం సరైన విధంగా కొనుగోళ్లు చేయడం లేదని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గుడాల శ్రీకాంత్ గౌడ్, ఆంజనేయులు అన్నారు. ఆదివారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు.గత అసెంబ్లీలో హరీష్ రావు రైతుల పక్షాన మక్కలు, పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని కోరగా ప్రభుత్వం స్పందించి కొనుగోలు ప్రారంభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వంకొనే వాటా ప్రక్రియ పూర్తి అయిందని, రాష్ట్ర ప్రభుత్వ వాటా ఎటు తేల్చకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. రైతులు ఎంతో కష్ట పడి పండించిన పొద్దు తిరుగుడు పంట మార్కెట్ యార్డులో కుప్పలు కుప్పలుగా పేరుకుపోయిందన్నారు. పొద్దు తిరుగుడు పంటను కొనుగోలు చేయడంలో కేంద్ర ప్రభుత్వ వాటా మాత్రమే పూర్తి అయిందని, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎటు తేల్చక పోవడంతో మార్కెట్ యార్డ్ ల్లో పొద్దు తిరుగుడు కుప్పలు, కుప్పలుగా ఉన్నాయన్నారు. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పొద్దుతిరుగుడు కొనుగోలు ప్రారంభించి రాష్ట్ర ప్రభుత్వ వాటా కొనుగోలు చేయాలన్నారు. లేనియెడల రైతుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వేణు,మనోజ్ గౌడ్, పర్శరాములు గౌడ్,నరేష్ సందేప్,అమర్,శ్రీకాంత్,సతీష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రైవేటు డిగ్రీ కళాశాలల ప్రచారంపై ఓయూ నజర్ - వాటిలో చేరొద్దని సూచన



హైదరాబాద్ :ప్రైవేటు, కార్పొరేటు డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తున్న ప్రచారాలపై ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫోకస్? పెట్టింది. వర్సిటీ అనుబంధ గుర్తింపు లేకుండా కొన్ని కార్పొరేటు కళాశాలలు చేస్తున్న ప్రచారం నేపథ్యంలో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదిత్య డిగ్రీ కళాశాల, బిజినెస్ స్కూల్ వంటి వాటి పేరుతో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ప్రచారం చేస్తున్న కళాశాలల యాజమాన్య ప్రతినిధులు ఉస్మానియా యూనివర్సిటీ నుంచి అసలు అనుబంధ గుర్తింపే పొందలేదు. దీంతో అధికారులు ఆ ప్రచారాలు నిజం కాదని ఖండించారు. విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరొద్దంటూ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇదే తరహాలో అనుబంధ గుర్తింపు లేకుండా నిర్వహిస్తున్న కళాశాలల సమాచారం సేకరిస్తున్నారు. తనిఖీలకు ఆచార్యులు, సిబ్బంది తీవ్ర కొరత : ఉస్మానియా వర్సిటీ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా 653 అనుబంధ డిగ్రీ కళాశాలలకు గుర్తింపు ఉండగా ఇందులో మూడోవంతు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో ఉన్నాయి. వీటిలో 20 శాతం వరకూ ప్రైవేటు, కార్పొరేటు డిగ్రీ కళాశాలలకు ఎటువంటి అనుబంధ గుర్తింపు లేదు. ఏదైనా పాత కళాశాలల అనుబంధ గుర్తింపుతో కొంతమంది యాజమాన్య ప్రతినిధు లు డిగ్రీ కోర్సులు నిర్వహిస్తున్నారు. అనుమతి లేకుండా పరీక్షలు, మార్కులు : మరికొన్ని యాజమాన్యాలు ఒక ప్రాంతంలో వర్సిటీ నుంచి అనుబంధ గుర్తింపు తీసుకుని హైదరాబాద్ నగరం, శివారు ప్రాంతాల్లో తమతమ బ్రాంచీల ను నిర్వహిస్తున్నాయి. ఆదిత్య డిగ్రీ, బిజినెస్ స్కూళ్ల పేరుతో ప్రచారం నిర్వహించిన వ్యక్తులు నగరం, పరిసర ప్రాంతాల్లో భారీస్థాయిలో ఫ్లెక్సీలు, హోర్డింగులు ఏర్పాటు చేసి ప్రచారం కల్పిస్తున్నారు. వాటిల్లో ఎక్కడా అనుబంధ గుర్తింపు యూనివర్సిటీ పేరును ప్రస్తావించడం లేదు. మరోవైపు అనుబంధ గుర్తింపు పొందిన డిగ్రీ కాలేజీలకు వెళ్లి తనిఖీలు చేసేందుకు సరైన సంఖ్యలో ఆచార్యులు, సిబ్బంది లేకపోవడంతో దానంతటదే హాయిగా కొనసాగుతోంది. స్వయం ప్రతిపత్తి(అటానమస్) హోదా కలిగిన కొన్ని డిగ్రీ కాలేజీలు వర్సిటీ అనుమతి లేకుండా పరీక్షలు నిర్వహిస్తూ, విద్యార్థులకు ఇష్టారాజ్యం గా మార్కులు వేస్తున్నాయి. "ఓయూ అనుబంధ గుర్తింపు లేకుండా ఎలాంటి డిగ్రీ కోర్సులు నిర్వహించినా ఆయా కాలేజీలు నిర్వహిస్తున్న ప్రచారం ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. తప్పుదోవ పట్టించే ప్రచారాలపై క్రిమినల్ కేసులూ పెట్టి శిక్ష పడేలా చేయిస్తాం. నామ్‌కేవాస్తే ప్రైవేటు డిగ్రీ కాలేజీలు నిర్వహిస్తున్న యజమానుల నుంచి వారి అనుబంధ గుర్తింపును కొందరు కొని సొంత పేర్లతో డిగ్రీ కళాశాలలు నిర్వహిస్తున్నారని ఇటీవల మా దృష్టికి వచ్చింది. ఇదీ కచ్చితంగా చట్టవిరుద్ధమే. త్వరలో నగర వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు చేపట్టనున్నాం" – ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఓయూ వీసీయూనివర్సిటీల్లో మతుపదార్థాలపై పోలీసుల పంజా : ఈ మధ్య మత్తుబారిన పడుతున్న వారిలో యువతే ఎక్కువాగా ఉంటోంది. హైదరాబాద్?లోని ఉస్మానియా, జేఎన్టీయూ క్యాంపస్‌లలో మత్తు పదార్థాలున్నాయా? ఎవరైనా తీసుకొస్తున్నారా? అన్న అంశాలను తెలుసుకునేందుకు అధికారులు, ప్రొఫెసర్‌లు, కొంతమంది విద్యార్థుల తో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. క్యాంపస్ లోని హస్టళ్ల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద కదలికలను గుర్తించేందుకు సీసీ కెమెరాలను కూడా పెట్టడానికి సన్నాహాలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులకు గంజాయి విక్రయించేందుకు ఎవరైనా ప్రయత్నించినా వెంటనే సమాచారం వచ్చేలా ప్రతి హస్టళ్లో కొందరు విద్యార్థులను స్పై, ఇన్?ఫార్మర్?లుగా ఏర్పాటు చేసుకోనున్నారు. జేఎన్టీయూ, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లోని ప్రైవేటు హస్టళ్లు ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారాన్ని ఈగిల్ టీంతో పంచుకున్నారు.

# 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలి



హైదరాబాద్, ఏప్రిల్ 19 : మహిళా రిజర్వేషన్ల అమలుకు ఎట్టి పరిస్థితుల్లోనూ కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యతిరేకం కాదని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ (శనివారం) సాయంత్రం మహిళల గురించి మాట్లాడారని తెలిపారు. 2027 జనగణన తర్వాత డీలిమిటేషన్ జరగాలని.. కానీ మోదీ తమిళనాడు, పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం 16,17,18 తేదీల్లో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు పెట్టారని ప్రస్తావించారు. (ఆదివారం) హైదరాబాద్ వేదికగా మీడియాతో కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు 2023లోనే ఆమోదం పొందిందని తెలిపారు. 2024 తర్వాత మహిళా రిజర్వేషన్లను ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.ఇండియా కూటమిపై బీజేపీ దుష్ప్రచారం.543 లోక్‌సభ స్థానాలకు 33 శాతం మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలని ఇద్దరు లోక్‌సభ సభ్యులు తప్ప అందరూ ఒప్పుకున్నారని కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లను అమలు చేస్తామని చెప్పిందే మోదీ, అమిత్ షాలని చెప్పుకొచ్చారు. 33 శాతం రిజర్వేషన్లు ఇప్పుడు అమలు చేసినా తమకు ఇబ్బందేమిలేదని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇండియా కూటమిపై బీజేపీ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. తాము మహిళా రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని.. డీలిమిటేషన్‌కు వ్యతిరేకమని స్పష్టం చేశారు. డీలిమిటేషన్ చేయాలంటే అన్ని రాజకీయ పార్టీల అభిప్రాయాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.గత విధానాలను అమలు చేయాలిఉత్తర భారతం, దక్షిణ భారతం మధ్య అంతరం లేకుండా డీలిమిటేషన్ చేయాలని కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. గతంలో ఇందిరాగాంధీ, వాజ్‌పేయి అనుసరించిన విధానాలను అమలు చేయాలని కోరారు.

# కేసీఆర్ సభ అంటే.. రేవంత్‌కు వెన్నులో వణుకు పుడుతుంది:




హైదరాబాద్ సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బాధ్యత కన్నా.. బీఆర్ఎస్ అంటేనే భయం ఎక్కువగా ఉందని మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు. అందుకేనేమో సిద్దిపేట వచ్చే ముందు భయంతో రైతు భరోసా ప్రకటిం చారని.. జరగబోయే జగిత్యాల సభ ముందు రెండో విడత రైతు భరోసా ప్రకటించారని తెలిపారు. ఇది రైతు భరోసా ప్రభుత్వం కాదని.. తెలంగాణ ప్రజలకు ఏ భరోసా, ఏ నమ్మకాన్ని ఇవ్వని ప్రభుత్వమని ఎర్రోళ్ల శ్రీనివాస్ ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ప్రేమ లేదని.. రాష్ట్ర ప్రజల పట్ల బాధ్యత లేదని విమర్శించారు. కానీ బీఆర్ఎస్ అంటే భయం.. కేసీఆర్ సభలు పెడితే వెన్నులో వణుకు ఉందన్నారు. ఇది బాధ్యతతో నడుపుతున్న ప్రభుత్వం కాదని.. బీఆర్ఎస్ పార్టీపై భయంతో నడుస్తున్న ప్రభుత్వమని విమర్శించారు. బాధ్యత లేని ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని స్పష్టంచేశారు.

# యాదగిరిగుట్టలో భక్తుల సందడి.. లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి పోటెత్తిన జనం

యాదాద్రి, ఏప్రిల్ 19 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థానంభక్తులతో కిక్కిరిసిపోయింది. (ఆదివారం) సెలవు రోజు కావడంతో స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఆలయ పరిసరాలు భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.దర్శన సమయాల వివరాలివే.భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో దర్శనానికి కొంత సమయం పడుతోంది. ఆలయ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం..ధర్మ దర్శనం (ఉచితం): సుమారు 2 గంటల సమయం పడుతోంది.ప్రత్యేక దర్శనం (శీఘ్ర దర్శనం): సుమారు గంట సమయం పడుతోంది.క్యూలైన్లలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తున్నారు.ఎండ



వేడిమి నుంచి ఉపశమనం..ప్రస్తుతం ఎండలు మండిపోతున్న నేపథ్యంలో, కాలినడకన వచ్చే భక్తులకు, క్యూలైన్లలో వేచి ఉండే వారికి ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో, అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో, మాడ వీధుల్లో భక్తులపై ఎండ పడకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. భక్తులు నడిచే దారిలో పాదాలు కాలకుండా నేలపై ప్రత్యేకమైన వైట్ కూల్ పెయింటింగ్‌ను వేశారు. క్యూలైన్లలో వేచి ఉండే భక్తుల కోసం నిరంతరం చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.నిత్య కైంకర్యాలు – భక్తుల రద్దీస్వామివారికి నిర్వహించే నిత్య కల్యాణం, సుప్రభాత సేవ, ఇతర కైంకర్యాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కొండపైకి వాహనాల రాకపోకలు పెరగడంతో పార్కింగ్ ప్రదేశాలు నిండిపోయాయి. పోలీసులు, సెక్యూరిటీ సిబ్బంది ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పర్యవేక్షిస్తున్నారు.భక్తులకు సూచన..ఎండ తీవ్రత దృష్ట్యా వృద్ధులు, చిన్నపిల్లలతో వచ్చే భక్తులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆలయ యంత్రాంగం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని అధికారులు కోరారు.

# జేఎన్‌టీయూహెచ్ తనిఖీల్లో అవినీతి పర్వం - అడిగినంత ఇస్తేనే అనుమతికి సిఫార్సు!

హైదరాబాద్ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ కళాశాలలపై జేఎన్‌టీ యూహెచ్ ఆచార్యులు తనిఖీలు నిర్వహిస్తారు. ఈ వ్యవహారం కొందరు ఆచార్యులకు కాసుల వర్షం కురిపిస్తోంది. ముఖ్యంగా వర్సిటీలో కీలక పదవిలో ఉన్న ఓ ఆచార్యుడు వస్తున్నారంటే కాలేజీ యజమానులు వణికిపోతున్నారు. ఆయన కాలేజీలో అడుగుపెడితే రూ.4 లక్షలు ముట్టజెప్పాల్సిందే అంటూ తలలు పట్టుకు ంటున్నారు. ఇవ్వకుంటే కనీస నిబంధనలు పాటించడంలేదని, వసతులు లేవని జేఎన్‌టీ యూహెచ్‌కు సిఫార్సు చేస్తారని, జేఎన్‌టీ యూహెచ్ అనుబంధ గుర్తింపు రాకపోవచ్చని భయపెడుతున్నారు. దీంతో కళాశాల యజమానులు ఆయన అడిగినంత ఇచ్చేస్తున్నట్లు తెలుస్తో ంది.జేఎన్‌టీయూహెచ్ అనుబంధ గుర్తింపు నకు : ప్రతి విద్యాసంవత్సరం ప్రారంభానికి ముందు జేన్‌టీయూహెచ్ తమ పరిధిలోని కళా శాలల్లో మౌలిక వసతులను, కళాశాల స్థితిగ తులను పరిశీలించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం కళాశాలలో




అన్ని వసతులు ఉంటే జేఎన్‌టీయూహెచ్ అనుబంధ గుర్తింపు ఇస్తుంది. దీనికోసం ఇద్దరు లేదా ముగ్గురు ఆచార్యులతో నిజ నిర్ధారణ కమిటీ (ఎఫ్ఎఫ్‌సీ)లను ఏర్పాటు చేస్తారు. అయితే ఈ విద్యా సంవత్సరానికిగాను ఈ నెల 10 నుంచి వర్సిటీ పరిధిలోని కళాశాలల తనిఖీలు మొదలయ్యాయి. ఈ తనిఖీలు ఈ నెల 25వ తేదీ వరకు కొనసాగనున్నాయి. గత సంవత్సరం వరకు కళాశాలను అనుసరించి కొందరు ఆచార్యులు రూ. లక్ష నుంచి రూ. 2 లక్షలు తీసుకునేవారనే ఆరోపణలు ఉన్నాయి.రూ. 4 లక్షల వరకు డిమాండ్ : కాగా ఈ ఏడాది జేఎన్‌టీయూలో కీలక పదవిలో ఉన్న ఆచార్యుడు ఏకంగా రూ.4 లక్షలు డిమాండ్? చేస్తున్నట్లు తెలిసింది. అయితే విచిత్రంగా ఆయన బృందానికే కీలకమైన, పెద్ద ఇంజినీరింగ్? కాలేజీలను తనిఖీ చేసేందుకు అప్పగిస్తుండటం గమనార్హం. డీమ్డ్ వర్సిటీగా మారాలని యోచిస్తున్న కీసర వైపు ఉన్న ఓ కళాశాల నుంచి, నాగోలు సమీప ప్రాంతంలోని మరో కళాశాల అందుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ బృందంలో తనిఖీలు నిర్వహించే సమయంలో ఆయనతో పాటు మరొకరు ఉంటారు. ఇతర బృందాల్లోని మరికొందరు ఇచ్చిన మేరకు తీసుకుంటున్నారని, కొందరు మాత్రం డిమాండ్ చేస్తున్నారని ప్రచారం సాగుతోంది. అలా అని అంతా ఒకేలా ఉంటారని అనుకుంటే పొరపాటే. ఇదే తరహాలో తనిఖీలు నిర్వహిస్తున్న వారిలో ముడుపులేమీ తీసుకుండా నిస్వార్థంగా, నిజాయితీగా పనిచేస్తున్న పలువురు ఆచార్యులు కూడా ఉన్నారు.వారు అడిగినంత ఇవ్వాల్సిందే : గతంలో కళాశాలలో తనిఖీలు నిర్వహించే బృందంలోని ఒక్కో సభ్యుడికి రూ. 50 వేల నుంచి రూ. లక్ష ఇచ్చేవాళ్లమని ఓ కళాశాల యజమాని పేర్కొన్నారు. ఈసారి చెరో వ్యక్తికి రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని తెలిపారు."గతంలో బృందంలోని ఒక్కో సభ్యుడికి రూ.50 వేల నుంచి రూ.లక్ష ఇచ్చేవాళ్లం. ఈసారి చెరో వ్యక్తికి రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో వారడిగింది ఇచ్చాం. ఓ ఆచార్యుడు మాత్రం తిరస్కరించారు. ఇలా తిరస్కరించడం ఇదే తొలిసారి" – ఓ కళాశాల యజమాని300 మంది అధ్యాపకుల తొలగింపు : తనిఖీలు పూర్తయిన కళాశాలల యాజమాన్యాలు మరోవైపు అధ్యాపకులను తొలగిస్తున్నాయి. ఇదే తరహాలో హైదరాబాద్? నగరంలోని ఓ ప్రముఖ గ్రూపు సంస్థ సుమారు 300 మంది అధ్యాపకులను తొలగించింది. దీనిపై కొందరు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్? ఆచార్య బాలకిష్టారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆయన ఈ సమస్యను జేఎన్?టీయూహెచ్? అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. విచారణ జరిపిన తర్వాత అది వాస్తవమని తేలితే తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# కేసీఆర్ హయాంలో రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారు



సిద్దిపేట జిల్లా, ఏప్రిల్ 19 : ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి వివేక్ వెంకట్ స్వామి వ్యాఖ్యానించారు. సిద్దిపేటకు ఏమైనా సమస్యలు ఉంటే ప్రత్యేక నిధుల ద్వారా అభివృద్ధి చేసామని పేర్కొన్నారు. (ఆదివారం) సిద్దిపేట పట్టణం 8వ వార్డుకు చెందిన పలువురు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడారు.కేసీఆర్ హయాంలోనే రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారని, వాటికి తమ ప్రభుత్వం రూ.60 వేల కోట్ల వడ్డీ కడుతుందని తెలిపారు. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఇచ్చామని వెల్లడించారు. వెయ్యి పడకల ఆస్పత్రి సిద్దిపేటకు అవసరం లేదని.. 500 బెడ్ల ఆస్పత్రి సరిపోతుందని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ నేతలు గ్రూపులు లేకుండా మున్సిపల్ పీఠం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో త్వరలో నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

# జగిత్యాలలో కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి తలసాని



**జగిత్యాల :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం జగిత్యాల లో జరగనున్న బహిరంగ సభ ఏర్పాట్లను మాజీ మంత్రి , బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ , ఎమ్మెల్సీ రమణ ఆదివారం పరిశీలించారు.పట్టణంలోని స్వామి వివేకానంద స్టేడియంలో బహిరంగ సభ నిర్వహణకు జరుగుతున్న ఏర్పాట్లు, జన సమీకరణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ లో చేరనున్న నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు.

# మేడ్చల్ జిల్లాలో డ్రగ్స్ దందా గుట్టురట్టు

మేడ్చల్ జిల్లా, ఏప్రిల్ 19 : మేడ్చల్ జిల్లా మల్లాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో నాచారం ఎక్సైజ్ పోలీసులు మెరుపు దాడి జరిపారు. పారిశ్రామిక ప్రాంతాలను, విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని గంజాయి విక్రయిస్తున్న ముఠా గుట్టురట్టు చేశారు. మల్లాపూర్ పారిశ్రామిక ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి భారీగా మత్తు పదార్థాలను స్వాధీనం చేసుకు న్నారు. నిందితుల వివరాలిలా.విశ్వసనీయ సమాచారం మేరకు నాచారం ఎక్సైజ్ పోలీసులు మల్లాపూర్‌లో తనిఖీలు చేశారు. ఈ సోదాల్లో ధారావత్ సంతోశ్, సందీప్ అనే ఇద్దరు వ్యక్తులను



పట్టుకున్నారు. నిందితుల దగ్గరి నుంచి 1.200 కిలోల పొడి గంజాయి, ఒక హోండా యాక్టివా బైక్, రెండు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసిన అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించారు. తదుపరి విచారణ కోసం నిందితులను రిమాండ్‌కు పంపించినట్లు పోలీసులు తెలిపారు.వైజాగ్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ అక్రమ రవాణా.పోలీసుల విచారణలో నిందితులు విస్తుపోయే నిజాలను వెల్లడించారు. వీరు ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఏజెన్సీ ప్రాంతాల నుంచి తక్కువ ధరకు ఎండు గంజాయిని కొనుగోలు చేసి, గుట్టుచప్పుడు కాకుండా హైదరాబాద్‌కు తరలిస్తున్నారు. భాగ్యనగరంలో గంజాయికి బానిసలైన వారిని గుర్తించి, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు నిందితులు ఒప్పుకున్నారు. మల్లాపూర్ వంటి పారిశ్రామిక ప్రాంతాల్లో పనిచేసే కార్మికులు, ముఖ్యంగా కాలేజీ విద్యార్థులే లక్ష్యంగా వీరు తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారని పోలీసులు తెలిపారు.పోలీసుల హెచ్చరిక..గంజాయి, ఇతర మత్తు పదార్థాల విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తున్నామని నాచారం ఎక్సైజ్ పోలీసులు పేర్కొన్నారు. పారిశ్రామిక ప్రాంతాల్లో నిఘా పెంచామని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయించినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. ఈ గంజాయి ముఠా వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా.? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని పోలీసులు కోరారు.


## దేవాలయాల పుష్కరిణుల్లో నీటిని నింపేందుకు యాక్షన్ ప్లాన్




**అమరావతి:** జలధార- జలహారతి కార్యక్రమానికి అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను నోడల్ అధికారిగా సీఎం చంద్రబాబు నాయుడు నియమించారు. ఈ విషయాన్ని జలధార కార్యక్రమం అమలుపై జరిగిన సమీక్షలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని మండలస్థాయి నోడల్ అధికారి నుంచి రాష్ట్రస్థాయి నోడల్ అధికారి వరకూ సవాల్‌గా తీసుకుని పని చేయాలని ఆదేశించారు. జలధార- జలహారతి కార్యక్రమంపై సీఎం చంద్రబాబు సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయి పనులను ఆయనకు అధికారులు వివరించగా.. పలు కీలక విషయాలపై వారికి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..'జలధారకు సంబంధించి ప్రతీ మండల నోడల్ ఆఫీసర్లు కీలకంగా వ్యవహరించాలి. అర్బన్ మండలాల్లోనూ నోడల్ అధికారులు పటిష్ఠంగా పర్యవేక్షించాలి. నీటి సంరక్షణ- నీటి భద్రత విషయంలో అన్నమయ్య జిల్లా మోడల్ రాష్ట్రవ్యాప్తంగా అమలు కావాలి. జలధార కార్యక్రమాన్ని సవాల్‌గా తీసుకుని పనిచేయాలి. భారీ వర్షాలు పడినా నీటి ముంపు లేకుండా ఉండేలా కాల్వలు, చెరువుల మరమ్మతులు చేపట్టాలి. వర్షాకాలంలో చెరువులన్నీ నింపేలా చర్యలు తీసుకోవాలి.

## తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి సీఎం చంద్రబాబు

అమరావతి, ఏప్రిల్ 19 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తమిళనాడులో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఆయన ఈ నెల 20, 21 తేదీల్లో పర్యటించనున్నారు.సీఎం షెడ్యూల్ వివరాలివే..ముఖ్యమంత్రి చంద్రబాబు (సోమవారం) మధ్యాహ్నం అమరావతి నుంచి ప్రత్యేక విమానంలో కోయంబత్తూరు బయల్దేరి వెళ్తారు. రెండు రోజుల పాటు సాగే ఈ పర్యటనలో సీఎం అత్యంత బిజీ షెడ్యూల్‌ను ఖరారు చేసుకున్నారు. కోయంబత్తూరు, హోసూరు, చెన్నై, ఆవడి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. ముఖ్యంగా తెలుగు ప్రజలు అధికంగా నివసించే ప్రాంతాలపై సీఎం చంద్రబాబు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఎన్డీఏ అభ్యర్థుల తరపున ఆయన ఓటర్లను అభ్యర్థించనున్నారు.కీలక బహిరంగ సభలు, రోడ్డు షోలు.చంద్రబాబు పర్యటనలో భాగంగా



భారీ బహిరంగ సభలు, రోడ్డు షోలు నిర్వహించేందుకు ఎన్డీఏ శ్రేణులు విస్తృత ఏర్పాట్లు చేశాయి. హోసూరు సమీపంలోని తాలిలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించనున్నారు. ఈ ప్రాంతంలో తెలుగు మాట్లాడే ఓటర్లు ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఈ సభ ప్రాధాన్యం సంతరించుకుంది. చెన్నై సమీన్నారు. జాతీయ స్థాయిలో ఎన్డీఏ బలోపేతానికి పంలోని ఆవడిలో చంద్రబాబు భారీ రోడ్డు షో నిర్వహించనున్నారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల గెలుపు ఆవశ్యకతను ఆయన ప్రజలకు వివరించనున్నారు.రాజకీయ ప్రాధాన్యం. దక్షిణాది రాజకీయాల్లో సీనియర్ నేతగా ఉన్న చంద్రబాబు ప్రచారం తమిళనాడులోని ఎన్డీఏ కూటమికి కొత్త ఉత్సాహాన్ని ఇస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. తమిళనాడులోని సరిహద్దు జిల్లాలు, చెన్నై నగరంలో తెలుగు వారి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. చంద్రబాబు రాకతో ఆ ఓట్లు ఎన్డీఏకు వస్తాయని కూటమి నేతలు భావిస్తున్నారు. జాతీయ స్థాయిలో ఎన్డీఏ బలోపేతానికి చంద్రబాబు తన వంతు సహకారాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన దృష్ట్యా తమిళనాడులోని హోసూరు, కోయంబత్తూరు ప్రాంతాల్లో తెలుగుదేశం, ఎన్డీఏ శ్రేణులు ఇప్పటికే భారీ ఫ్లెక్సీలు, తోరణాలతో స్వాగత ఏర్పాట్లు పూర్తి చేశాయి. రేపు మధ్యాహ్నం నుంచి సీఎం పర్యటన ప్రారంభం కానుంది.

## పవన్ కల్యాణ్‌కు ప్రధాని మోదీ ఫోన్ – ఆరోగ్య పరిస్థితిపై ఆరా

**హైదరాబాద్:** జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై ప్రధాని మోదీ ఆరా తీశారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పవన్‌తో ప్రధాని ఫోన్‌లో మాటాడారు. ఈ మేరకు 'ఎక్స్'లో ప్రధాని పోస్టు చేశారు.ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర అనారోగ్యం పాలయ్యారు. దీంతో వైద్యులు ఆయనకి శస్త్ర చికిత్స చేసినట్లు పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ (శనివారం) వెల్లడించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో ఈ శస్త్రచికిత్స జరిగింది. శుక్రవారం ఉదయం పంచాయతిరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో సమీక్ష నిర్వస్తున్న సందర్భంలో పవన్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.

అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని : తీవ్రమైన తలనెప్పి, కళ్లు తిరిగటంతో ఇబ్బందిపడ్డారు. దీంతో ఆయన వ్యక్తిగత వైద్యుల సలహాతో శుక్రవారంనాటి అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకుని హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు. అక్కడ అపోలో ఆసుపత్రిలో వైద్య పరీక్షలతోపాటు ఎం.ఆర్.ఐ. స్కానింగ్





చేశారు. వైద్య పరిక్షల నివేదికలు, స్కానింగ్ రిపోర్టును పరిశీలించిన వైద్యులు పవన్ కల్యాణ్‌కు శస్త్ర చికిత్స చేయాలని చెప్పారు. ఆ మేరకు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స పూర్తి చేశారు.కొద్ది నెలలుగా ఇబ్బందిపడుతున్న పవన్ : ప్రస్తుతం పవన్ కల్యాణ్ ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు చెప్పారు. వారం నుంచి పది రోజులపాటు విశ్రాంతి అవసరమని సూచించారు. ఆ తర్వాత పవన్ కల్యాణ్ అధికారిక కార్యక్రమాలలో పాల్గొనవచ్చని డాక్టర్లు తెలిపారు. అయితే తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుందని, పూర్తి స్వస్థత చేకూరడానికి ఎక్కువ కాలం పడుతుందని చెప్పారు.అయితే కొద్ది నెలలుగా పవన్ ఆరోగ్యపరంగా ఇబ్బందిపడుతున్నారు. వైద్యుల సలహాలు తీసుకుని విధులకు హాజరవుతున్నారు. ఇప్పుడు సమస్య తీవ్రం కావటంతో ఆసుపత్రిలో చేరటంతో పాటు, ఆపరేషన్ చేయించుకోవాల్సి వచ్చిందని పవన్ రాజకీయ కార్యదర్శి, శాసనమండలి సభ్యులు పి. హరిప్రసాద్ ఓ ప్రకటన విడుదల చేశారు.పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలి : ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. 'పవన్ అతి త్వరలో సంపూర్ణ ఆరోగ్యం, నూతనోత్తేజంతో తిరిగి రావాలి' అని ఎక్స్ వేదికగా అభిలషించారు.స్పందించిన మంత్రి లోకేశ్ : శస్త్రచికిత్స చేయించుకుతిరిగి రావాలి' అని ఎక్స్ వేదికగా అభిలషిం ు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్టు మంత్రి లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. వైద్యుల సూచనల మేరకు విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. నిత్యం రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే ఆశ, శ్వాసగా పనిచేసే పవన్ త్వరలో పూర్తి ఆరోగ్యవంతులై ప్రజాసేవకు పునరంకితం ఆకాంక్షించారు.

## జగన్ నుంచి ఏబీఎన్ ఎండీ రాధాకృష్ణకు ప్రమాదం ఉంది

రాజమంద్రి, ఏప్రిల్ 19 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ రాజమ ండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి సంచలన వ్యాఖ్యలు చేశారు. హత్య రాజకీ యాలకు జగన్ అలవాటు పడ్డారని విమర్శలు చేశారు. జగన్‌తో ఏబీఎన్ – ఆంధ్రజ్యోతి సంస్థల ఎండీ వేమూరి రాధాకృష్ణ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ప్రజా సమస్యలు వెలుగులోకి తీస్తుకొస్తున్న రాధాకృష్ణకు జగన్ నుంచి ప్రమాదం ఉందని పేర్కొన్నారు. రాధాకృష్ణపై దాడి చేయించే ప్రమాదం ఉందని.. అందుకే జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.తండ్రిని అడ్డుపెట్టుకొని పరిటాల రవిని హత్య చేయించారు. (ఆదివారం) రాజమండ్రిలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో గోరంట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాటాడారు. తండ్రిని అడ్డుపెట్టుకొని పరిటాల రవిని హత్య చేయించిన చరిత్ర జగన్‌దని ఎద్దేవా చేశారు. పరిటాల రవి చుట్టూ ఉన్న అనేక మందిని హత్యలు చేయించారని ఆరోపించారు. జగన్ తన తాత రాజారెడ్డి నుంచి హత్యా రాజకీయాలను వారసత్వంగా వుణికిపుచ్చుకున్నారని సెటైర్లు గుప్పించారు. అధికారం కోసం జగన్ సొంత బాబాయి




వివేకానందరెడ్డినే హత్య చేయించి కేసులు మాఫీ చేయించ ుకునేందుకు కుట్రలకు పాల్పడ్డారని విమర్శించారు.చంద్రబాబును జైల్లో పెట్టించిన దుర్మార్గుడు జగన్..జగన్ చేస్తున్న కుట్రలను ప్రజలందరూ గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి 54 రోజులు జైల్లో పెట్టించారని ధ్వజమెత్తారు. చంద్రబాబును జైల్లో పెట్టించిన దుర్మార్గుడు జగన్ అని ఆగ్రహించారు. ఆస్తికోసం చెల్లిని, తల్లిని దూరం పెట్టారని దుయ్యబట్టారు. ఆయన లాంటి రాక్షసుడు మళ్లీ అధికారంలోకి వస్తే రాష్ట్రంతో పాటు దేశమే నాశనం అవుతుందని విమర్శించారు. జగన్ పొరపాటున కూడా మళ్లీ అధికారంలోకి వచ్చే అవకాశం లేదని, ప్రజలని గోరంట్ల బుచ్చయ్య చౌదరి స్పష్టం చేశారు.

## ఎస్సీ, ఎస్టీలకు వందశాతం సబ్సిడీతో సోలార్ ప్యానెల్స్

**నంద్యాల, ఏప్రిల్ 19 :** ప్రజల జీవితాల్లో గొప్ప మార్పు తీసుకురాగలిగే పీఎం సూర్య ఘర్ పథకం ప్రారంభించటం చాలా ఆనందంగా ఉందని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా కోటి గృహాలకు ఉచిత విద్యుత్ అందించాలనే మహత్తర లక్ష్యంతో ఈ పథకం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు వందశాతం సబ్సిడీతో ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఈరోజు (ఆదివారం) బనగానపల్లె పంచమపేటలో ప్రధానమంత్రి సూర్యఘర్ ఉత్సవ్‌ను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే సీఎం చంద్రబాబు నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీలకు వందశాతం సబ్సిడీతో సోలార్ ప్యానల్స్ అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఇతర వర్గాలకు 40శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని పేర్కొన్నారు. బనగానపల్లె నియోజకవర్గంలో 4606 మంది, బనగానపల్లె మండలంలో 2910 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులు ఈ



పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని వివరించారు. పంచమపేటలో 331 మంది లబ్ధిదారులకు ఈ పథకాన్ని అందిస్తున్నామని వెల్లడించారు.ఈ పథకం ద్వారా నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందవచ్చని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించవచ్చని అన్నారు. అదనంగా ఉత్పత్తి అయ్యే విద్యుత్ ప్రభుత్వానికి అమ్ముకునే వెసులుబాటు ఉంటుందని వివరించారు. ఈ పథకం కేవలం ఉచితంగా విద్యుత్‌ను అందించడం మాత్రమే కాదని... దేశాన్ని పునరుత్పాదక శక్తి వైపు తీసుకెళ్లే గొప్ప అడుగని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## సీఎం 'హామీ' ఇచ్చారు నెరవేర్చారు – చిరువ్యాపారికి ఇంటి స్థలం, పింఛను, రుణం మంజూరు

: ముఖ్యమంత్రి చంద్రబాబు ఓ చిరువ్యాపారికి ఇచ్చిన హామీ నెరవేరింది. 2025 అక్టోబర్ 20న విజయవాడలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం బీసెంట్ రోడ్డుకు వెళ్లారు. దుకాణాల వద్దకు వెళ్లి చిరువ్యాపారులతో మాట్లాడారు. ఈ క్రమంలో అక్కడే బండిపై వ్యాపారం చేస్తున్న సీహెచ్ దుర్గారావును పలకరించారు. తనకు అనారోగ్యం వల్ల ఒక కాలు తీసేశారని, పింఛను కూడా రావట్లేదని దుర్గారావు సీఎం వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.సీఎం 'హామీ' ఇచ్చారు నెరవేర్చారు – చిరువ్యాపారికి ఇంటి స్థలం, పింఛను, రుణం మంజూరు వ్యాపారానికి సాయం చేయాలని అలాగే ఇంటి స్థలం కూడా ఇప్పించాలని కోరారు. మూడింటిని మంజూరు చేయిస్తానని సీఎం హామీ ఇచ్చారు. ఇప్పుడు అవి నెరవేరాయి. దుర్గారావు భార్య కృష్ణవేణి పేరుతో ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ నాలుగు రోజుల కిందట అధికారులు వారికి పట్టా అందజేశారు. వ్యాపారానికి అవసరమైన సాయం కోసం ముద్ర రుణం రూ.30 వేలు దుర్గారావు బ్యాంకు ఖాతాలో జమ చేశారు. పింఛను కూడా ఈ నెలలో మంజూరైందని



కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సీఎం ఇచ్చిన హామీ నెరవేరడం పట్ల దుర్గారావు, ఆయన భార్య సంతోషం వ్యక్తం చేశారు."గతంలో విజయవాడలో సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఆ సమయంలో దుకాణాల వద్దకు వచ్చి మా చిరువ్యాపారులతో మాట్లాడే క్రమంలో నా ఆరోగ్య పరిస్థితిని, ఆర్థిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే మీకు అన్ని విధాలుగా సాయపడతామని హామీ ఇచ్చారు. అయితే అతి తక్కువ సమయంలోనే నన్ను, నా కుటుంబాన్ని ఆదుకున్న సీఎం చంద్రబాబుకు మా కుటుంబమంతా రుణపడి ఉంటాం ." – సీహెచ్ దుర్గారావు, లబ్ధిదారుడుగతంలో సైతం: వివిధ సందర్భాల్లో సాయం అడిగిన అందరికీ సీఎం చంద్రబాబు అండగా నిలిచారు. హామీ ఇచ్చిన కొన్ని రోజులకే దాన్ని నెరవేర్చారు. అందులో కొన్ని సంఘటనలు తీసుకుంటే, పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం యలమంద గ్రామం లో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉల్లం గుల ఏడుకొండలు పింఛను అందుకున్నారు. యలమంద గ్రామంలో గాలి మిషన్ ద్వారా వాహన టైర్లకు గాలి నింపి జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం గాలి మిషన్ పాడై సంపాదన ఇబ్బందిగా మారిందని పింఛను పంపిణీ కార్యక్రమానికి వచ్చిన సీఎం చంద్రబాబుకు ఏడుకొండలు విన్నవించుకున్నారు.ఈ నేపథ్యంలో లబ్ధిదారునికి నూతన గాలి మిషన్ అందజేయాలని కలెక్టర్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు లబ్ధిదారుడు ఉల్లంగుల ఏడుకొండలుకు నూతన గాలి మిషన్?ను కలెక్టర్ పి. అరుణ్ బాబు అందజేశారు. కార్యక్రమంలో నరసరావుపేట ఆర్డీవో మధులత, తహశీల్దార్ వేణుగోపాల్, తదితర సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్రమంలో ఏడుకొండలు సీఎం చంద్రబాబు చేసిన సాయంపై ఆనందం వ్యక్తం చేశారు.ఇదే కాకుండా హామీ ఇచ్చిన పలువురికి చంద్రబాబు సాయం అందిస్తున్నారు. గతంలో కృష్ణా జిల్లాలో చంద్రబాబు పర్యటన సందర్భంగా ఓ దివ్యాంగ యువకుడు తనకు సాయం చేయాలని కోరాడు. "సార్, నేను ఆటోడ్రైవర్‌ని. మీరు సీఎంగా గెలిస్తే నాకు రేషనుకార్డు, దివ్యాంగ ఫించను ఇస్తారని జగన్ అభిమానితో శపథం చేశాను. మీరు సీఎం అయ్యాకనే జనం ముఖాల్లో నిజమైన నవ్వులు చూస్తున్నా" అని ఈడ్పుగల్లుకు చెందిన నువ్వుల సాయి కృష్ణా అనే వికలాంగ యువకుడు చంద్రబాబు ఎదుట చకగ్గా మాట్లాడి ఆకట్టుకున్నాడు. దీంతో సాయి కృష్ణాకు హామీని చంద్రబాబు నెరవేర్చారు.

## శత వసంతాల ఆంధ్ర విశ్వవిద్యాలయం

తొలి భాషా ప్రయుక్త విద్యా సంస్థగా 'ఏయూ' అవతరించింది. దేశంలో అనేక విశ్వవిద్యాలయాలు ఉన్నప్పటికీ 'విశ్వకళాపరిషత్' అనే పేరు ఏయూకు మాత్రమే ఉంది. పేరుకు తగినట్టుగానే లలిత కళలైన నృత్యం, సంగీతం, చిత్రలేఖనం, రంగస్థలం, శిల్పం వంటి వాటికి యూని వర్సిటీలో స్థానాన్ని కల్పించారు. లక్షలాది మందిని విద్యావంతులను చేసిన ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఘనమైన చరిత్ర ఉంది.వందేళ్ల క్రితం... బెజవాడ కేంద్రంగా. ..ఆంధ్ర ప్రాంతంలో వర్సిటీ ఏర్పాటు కోసం 1913 నుంచి ఐదేళ్లపాటు పెద్దఎత్తున ఉద్యమాన్ని నిర్వహించారు. ఫలితంగా 1926 మద్రాస్ యూనివర్సిటీ చట్టం ద్వారా 'ఆంధ్ర విశ్వవిద్యాలయం' ఏర్పడింది. అనేక అంశాలను




పరిగణనలోకి తీసుకుని 1926 ఏప్రిల్ 26న బెజవాడ కేంద్రంగా ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్ర ప్రాంతంలో 20 బీఈడీ, 20 డిగ్రీ హనర్స్ కాలేజీలు ఏయూ పరిధిలోకి వచ్చాయి. 1923లో పెట్టిన ఆంధ్ర మెడికల్ కాలేజీని కూడా ఏయూ పరిధిలోకి తీసుకువచ్చారు. అలా, పరిపాలన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి స్నాతకోత్సవాన్ని 1927లో విజయవాడలో నిర్వహించారు.ఆంధ్ర యూనివర్సిటీ తొలి వైస్ చాన్సలర్‌గా సీఆర్ రెడ్డి, మొదటి రిజిస్ట్రార్‌గా సీడీ శెట్టి నియమితులయ్యారు. వర్సిటీ ఏర్పాటైన రోజే వీసీగా సీఆర్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. అప్పట్లో ఉపకులపతికి ప్రతి నెల వచ్చే రెండు వేల వేతనంలో సగం మొత్తాన్ని ఆయన వర్సిటీ అభివృద్ధికి విరాళంగా ఇవ్వడంతోపాటు అభివృద్ధికి దాతలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆ తరువాత బెజవాడ నుంచి మరో ప్రాంతానికి తరలించాలన్న డిమాండ్ వచ్చింది. సిండికేట్ (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ తరహా) సభ్యుల్లో అత్యధికులు విశాఖకు తరలించాలని సూచించారు. దాంతో 1930 సెప్టెంబర్ 5న విశాఖలో 'ఏయూ' ఏర్పాటైంది. సర్క్యూట్ హౌస్ డౌన్‌లోని వాల్తేర్ అప్‌ల్యాండ్ ప్రాంతంలో భవనాన్ని అద్దెకు తీసుకుని వర్సిటీ అధికారులు కార్యాలయాలను ఏర్పాటుచేశారు.వెయ్యి ఎకరాలతో ఏర్పాటుకొన్నాళ్లకు రెవెన్యూ, దాతలు అందించిన భూమి కలిపి మొత్తం వేయి ఎకరాల సువిశాల ప్రాంగణంలో 'ఏయూ' ఏర్పాటైంది. పిఠాపురం, విజయనగరం, బొబ్బిలి, జైపూర్ రాజులు, విశాఖకు చెందిన కొందరు భారీగా విరాళాలను అందించేందుకు ముందుకు వచ్చారు. ప్రభుత్వం కూడా కొంత మొత్తాన్ని గ్రాంటుగా ఇచ్చింది.

## చంద్రబాబు జన్మదినం.. అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం అందజేసిన భువనేశ్వరి



**అమరావతి, ఏప్రిల్19:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదినం రేపు. ఈ నేపథ్యంలో అన్న క్యాంటీన్లకు ఆయన సతీమణి భువనేశ్వరి రూ. 76 లక్షల విరాళాన్ని అందజేశారు. అందుకు సంబంధించిన చెక్కును ఆదివారం ఉన్నతాధికారులకు ఆమె అందజేశారు. ఈ నగదుతో సోమవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 296 అన్న క్యాంటీన్లలో ఉచితంగా భోజనాన్ని అందించనున్నారు. అనంతరం నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు అమ్మను తలపిస్తున్నాయన్నారు. ఇది లక్షలాది మంది పేదల కడుపు నింపే మహోన్నత కార్యక్రమం అని అభివర్ణించారు. ఈ క్యాంటీన్ల ద్వారా రూ.5 లకే పరిశుభ్రమైన వాతావరణంలో గౌరవంగా పేదలకు భోజనం అందిస్తున్నారని ఆమె తెలిపారు. ప్రతి ఏటా అన్న క్యాంటీన్లకు నారా భువనేశ్వరి భారీగా విరాళాన్ని అందిస్తున్న సంగతి తెలిసిందే.

# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.ఎస్.వాసు సమక్షంలో బిజెపిలో చేరిన యువకులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 :**డివిజన్ యువమోర్చ అధ్యక్షులుగా నియమితులైన తమ్మిశెట్టి అశోక్ కుమార్ (బబ్లు) నాయకత్వంలో, డివిజన్ బిజెపి అధ్యక్షులు శాంపూర్ విజయేందర్ రెడ్డి అధ్యక్షతన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యం.ఎస్.వాసు సమక్షంలో బిజెపిలో చేరిన సాయిబాబా నగర్ యువత వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వాసు.ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ భవిష్యత్తు బిజెపిదే, పార్టీ కోసం అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామం అన్నారు.రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో డివిజన్ లో గెలుపే లక్ష్యంగా పని చేద్దామని పిలుపునిచ్చారు.జగదీష్, ఆంజనేయులు, సుశాంత్, యండీ ఇర్ఫాన్, జస్వంత్, సునీల్ కుమార్, దేవేందర్, బాలాజీ, జితిన్,శివ, అఖిల్,రవి,రోనాక్, జై సింగ్, సోహైల్, చైతన్య, సంతోష్, మణికంఠ,జస్విన్, వినయ్,జావీద్, సతీష్ ఇతర యువకులను బిజెపిలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి కంటెస్టెడ్ కార్పోరేటర్ కళ్యాణి శ్రీనివాస్, డివిజన్ బిజెపి జనరల్ సెక్రటరీ విఘ్నేష్ ముదిరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు సత్తిబాబు రాజు, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, మారుతి నాయుడు పిప్పళ్ళ, ఆఫ్గాని నరసింహ, గజపాక శ్యామ్, వినయ్ పాల్గొన్నారు.

# విజేతలకు ప్రశంసా పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్





**రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్19, :**వివేకానంద విధ్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా డి టి ఓ గ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాసోత్సవ ల సందర్భంగా నిర్వహించిన రంగోలి పోటీల్లో స్థానిక అశోక్ నగర్ లోని వివేకానంద విధ్యానికేతన్ విద్యార్థులు జి అమూల్య వి.సంజన వినీత మాన్యశ్రీ శ్రీష్మశ్రీ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించారు. విజేత లకు కలెక్టర్ గరిమ అగర్వాల్ ప్రశంసా పత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో డి టీ ఓ లక్ష్మణ్ పాల్గొని విద్యార్థుల ను అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దిడ్డి శ్రీనివాస్ ప్రిన్సిపాల్ బుచ్చారావు మహేందర్ రెడ్డి పాల్గొని భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. దీనికి విద్యార్థుల తల్లి దండ్రులు ఉపాధ్యాయులు సహకారం అవసరమని తెలిపారు.

# హిందూ ధర్మ పరిరక్షణకు ఏకమవ్వండి

**- 25న బొమ్మల గుడిలో భారీ ఆధ్యాత్మిక కార్యక్రమం**



**జమ్మికుంట, ఏప్రిల్ 19 :** జమ్మికుంట పట్టణ కేంద్రంలోని, ప్రసిద్ధ శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం (బొమ్మల గుడి)లో ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న హిందూ సమ్మేళనం, గోపూజ కార్యక్రమాల ను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాల ని, మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) పిలుపునిచ్చారు. ఆదివారం రోజున ఆలయ పరిసరాల్లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా నిర్వహించే ఈ భారీ సమ్మేళనానికి జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి హిందూ బంధువులు, భక్తులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఆధ్యాత్మికతను చాటి చెప్పేలా నిర్వహించే ఈ గోపూజ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, స్థానిక కౌన్సిలర్లు చందా రాజు, బచ్చు భాస్కర్, యాంసాని సురేష్, రాజ్ కుమార్ తో పాటు పలువురు ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై కార్మికులంతా ఏకం కావాలి

**- హుజురాబాద్ సీఐటీయూ సమావేశంలో పిలుపు**




**హుజురాబాద్, ఏప్రిల్ 19 :** జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల్లో గత రెండు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం రోజున హుజురాబాద్‌లోని సీఐటీయూ మండల కార్యాలయంలో నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలలుగా ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కాకపోవడం వల్ల వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్న కార్మికుల బకాయిలను కూడా తక్షణమే చెల్లించాలని కోరారు. లేనిపక్షంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట భారీ ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ కార్మికులను దారుణంగా మోసం చేస్తున్నాయని శంకర్ మండిపడ్డారు. ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చిన లేబర్ కోడ్ల ద్వారా అన్‌స్కిల్డ్ వర్కర్‌కు రూ. 783 నుండి హై-స్కిల్డ్ వర్కర్‌కు రూ. 1035 వరకు రోజువారీ వేతనం అందుతుందని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వాలు, క్షేత్రస్థాయిలో ఉన్న కార్మికులకు కనీసం నెలకు ఇచ్చే రూ. 9500 వేతనాన్ని కూడా సకాలంలో ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రభుత్వాల మోసపూరిత ప్రకటనల వల్ల కార్మికుల కొనుగోలు శక్తి పడిపోయి, కుటుంబాలను పోషించుకోలేని దుర్భర స్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పరిపాలన అని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం, అచ్చేదిన్ అంటున్న కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమను దోచుకుంటున్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం కార్మికులంతా ఏకమై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, సీఐటీయూ నాయకులు చొప్పదండి బిక్షపతి, మరలమరి రవి, ఆకునూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చేగుంటలో.. అంగరంగ వైభవంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు





**చేగుంట, ఏప్రిల్ 19,** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల మధ్య అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ రెడ్డిని భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం గాంధీ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంగళరావు మాట్లాడుతూ.. మాజీ మంత్రి ముత్యం రెడ్డి ఆశయ సాధన కోసం శ్రీనివాస్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియా డారు. సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ మాట్లాడుతూ శీనన్న సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిష్ఠించా లని ఆకాంక్షించారు. మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవా ల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ మహమ్మద్ రఫీ, డైరెక్టర్లు ముజామిల్, స్టాలిన్, ఆంజనేయులు, చౌదరి శ్రీనివాస్, నాయకులు అయిత పరంజ్యోతి, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు కురుమ లక్ష్మి, సంద్రుగు శ్రీకాంత్, పుర్ర ఆగం, మద్దూరి రాజు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా అక్షయ తృతీయ

**- బాసర ఆలయంలో "అక్షయ" శోభ**

**- భక్తులతో కిటకిటలాడిన ఆలయ క్షేత్రం**





**నిర్మల్, ఏప్రిల్ 19,** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ముధోల్, ఖానాపూర్, నిర్మల్, నియోజక కేంద్రాలలో ఆయా మండల గ్రామాలలోని ఆదివారం మంచి ముహూర్తం అక్షయ తృతీయ ఉండడం వలన స్వాధ్యాయ భక్తులు ఘనంగా అక్షయ తృతీయ వేడుకను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం వచ్చే అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకొని స్వాధ్యాయ భక్తులు భక్తి చింతాలతో గ్రామ హనుమాన్ మందిరం నుండి దాదాజీ చిత్రపటంతో ఊరేగింపుగా ప్రత్యేక ర్యాలీ చేపట్టి కొందరు రైతులు తమ కాడెద్దులతో ట్రాక్టర్లతో ప్రత్యేక ర్యాలీలో పాల్గొనగా అనంతరం స్వాధ్యాయ పేరుపై ప్రత్యేక పంట పొలాన్ని చదును చేసి అక్కడ గీతాలాపన స్వాధ్యాయ పాటలు పాడుతారు. ఈ సందర్భంగా స్వచ్ఛ యొక్క విశిష్టత ఏందంటే...? సనాతన హిందూ ధర్మం యొక్క వైశాఖ మాసంలో శుక్లపక్ష తదియ మూడవ స్థితి అక్షయమంటే నశించినది తగ్గనిది లేదా ఎప్పుడు ఉండేది అని అర్థం అక్షయ తృతీయ పర్వదినాన్ని కొందరు దానం ధర్మం స్వాధ్యాయ యోగ సాధనాలు మరికొందరు బంగారు వెండి కొనుగోలు చేయగా నూతన గృహ ప్రవేశాలు నూతన వస్తువులు నూతన పనులు చేపట్టడం ఇది అనవాయితీ ఈరోజున వైష్ణవుని పూజలు భక్తులు ప్రత్యేకంగా చేస్తారు. ఈ నేపథ్యంలో బాసర పవిత్ర పుణ్యక్షేత్రంలోని చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో భక్తుల సందడి నెలకొంది. భక్తులు రైలు బస్సు మార్గాన కాకుండా ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చి పవిత్ర పుణ్య గోదావరి నదిలో స్నానాలు ఆచరించి నది ఒడ్డున గల సర్వేశ్వర ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి నేరుగా అమ్మవారి దర్శనానికి బయలుదేరగా ప్రత్యేక భారీ కేట్లలో నిల్చోని కొందరు భక్తులు తమ చిన్నారులకు మంచి ముహూర్తం అక్షయ తృతీయ ఉండడం వలన తమ చిన్నారులకు అక్షరాభ్యాసాలతో పాటు కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం అమ్మవారి మహా మంగళహారతి తీసుకొని నేరుగా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. దీనితో ఆలయ ప్రాంగణంలో ఎటు చూసినా భక్తుల సందడి నెలకొంది కొందరు భక్తులు స్వాధ్యాయపరులు భూమాతను నమ్ముకుని ఉన్న రైతులు భూదేవి పూజలు చేసి ఆనందం వ్యక్తం చేస్తూ అక్షయ తృతీయ అంటే మంచి రోజు అంటూ మంచి పనులను చేసుకోవడమే ఈ యొక్క అర్థమని కొందరు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ విషప్రచారం..

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**జగిత్యాల, ఏప్రిల్ 19** ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు ఉద్దేశపూర్వకంగా విషప్రచారం చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విమర్శించారు. జగిత్యాలలో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించనున్న సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను మంత్రి తీవ్రంగా ఖండించారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌లతో కలిసి మంత్రి మాట్లాడారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అక్రమాలకు పాల్పడి ఇప్పుడు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. కొండగట్టు ఘాట్ రోడ్డులో 2018లో జరిగిన ప్రమాదంలో 60 మంది ప్రాణాలు కోల్పోయినా, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధిత కుటుంబాలను పరామర్శించలేదని మంత్రి గుర్తుచేశారు. అలాంటి నాయకులు ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమన్నారు.ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేయడం తగదని హెచ్చరించిన మంత్రి, ప్రజల సమస్యల పరిష్కారానికి సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి పనిచేస్తున్నారని చెప్పారు. ఆయన నాయకత్వంలో ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేస్తోందన్నారు. ఎన్నికల్లో వరుస ఓటములను జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. ప్రజలు ఇప్పటికే బీఆర్ఎస్ నాయకత్వాన్ని తిరస్కరించారని, మరోసారి కూడా ప్రజలే గట్టి సమాధానం చెబుతారని పేర్కొన్నారు.ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిపై కేటీఆర్ చేసిన ఆరోపణలను ఖండించిన మంత్రి, అభివృద్ధి అంటే ఏమిటో ప్రత్యక్షంగా చూపించేందుకు ధర్మపురికి రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో సాంఘిక సంక్షేమ శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని, సంక్షేమ వసతి గృహాల నిర్మాణంలో విఫలమయ్యారని ఆరోపించారు. జగిత్యాలలో నిర్వహించనున్న బీఆర్ఎస్ సభలో పదేళ్ల పాలనలో ప్రజలకు ఏం చేశారో స్పష్టంగా వివరించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి అండగా ప్రభుత్వం..



**మంత్రి అడ్లూరి పరామర్శ**



**జగిత్యాల, ఏప్రిల్ 19** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నందగిరి గ్రామంలో హార్వెస్టర్ బావిలో పడి డ్రైవర్ మృతి చెందిన ఘటనపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందించి, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆదివారం సాయంత్రం మంత్రి నందగిరి గ్రామానికి చేరుకుని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. హార్వెస్టర్ బావిలో పడిన ఘటనకు సంబంధించిన వివరాలను స్థానికులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. మృతి చెందిన డ్రైవర్ మధు మృతదేహాన్ని బయటకు తీసేందుకు చేపడుతున్న చర్యలను సమీక్షించారు.

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి, ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని భరోసా ఇచ్చారు. ప్రమాదానికి కారణమైన బావిని పరిశీలించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌తో ఫోన్‌లో మాట్లాడిన మంత్రి, మృతదేహాన్ని త్వరగా వెలికితీయడంతో పాటు పోస్టుమార్టం పూర్తయ్యే వరకు అధికారులు అక్కడే ఉండి పర్యవేక్షించాలని సూచించారు. అంత్యక్రియలు ముగిసే వరకు బాధిత కుటుంబానికి అండగా నిలవాలని స్థానిక నాయకులకు సూచించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న బావి గురించి గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకురాగా, వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను గ్రామానికి పంపించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు.

## చింతలపూడి నియోజకవర్గం స్వాగతం ముక ద్వారాన్ని నియోజకవర్గ సరిహద్దులో ఏర్పాటు చేయలనే తమ సంకల్పానికి నేడు అంకురార్పణం జరిగింది.






**చింతలపూడి :** నియోజకవర్గం స్వాగత ముఖద్వారాన్ని నియోజవర్గ సరిహద్దులో ఏర్పాటు చేయాలనే తన సంకల్పానికి నేడు అంకురార్పణ జరిగింది. చింతలపూడి నియోజకవర్గ ముఖద్వారాన్ని సరిహద్దు ప్రారంభం గా ఉన్న వలసపల్లి చెక్ పోస్ట్ సమీపంలో ఏర్పాటు చేయడానికి నిర్ణయించి ఈ మేరకు ఆదివారం స్థల పరిశీలన చేశారు. ఈ మేరకు ఆర్ అండ్ బి అధికారులతో చర్చించి 30 అడుగుల ఎత్తు న రోడ్డుకు రెండు వైపులా కట్టడాల నిర్మించి స్వాగతం ఒక ద్వారం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు మొదలు పెట్టారు. మేరకు ధర్మాజీ గూడెం గ్రామ నాయకులతో కలిసి ఆ ప్రదేశాలను పరిశీలించి మొక్క ద్వారా కార్యక్రమాలను కార్యరూపంలో పెట్టాల్సిందిగా సూచించారు.

## ఏప్రిల్, 20వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని ముందస్తుగా అనంతపురం నగరంలోని రవికాంత్ రమణ నిర్వహిస్తున్న మీనాక్షమ్మ సమ్మిళిత వికాస కేంద్రంనందుఅనాధలకు,దివ్యాంగురాల్లకు శానిటరీ పాడ్స్, ప్లేటు, మగ్గులు,నీటి బాటిల్స్, పుస్తకాలు మొ. ఇతర వస్తువులను తమ్ముడు బండారు సాయి పవన్ తో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి పంపిణీ




**అనంతపురం :** ముఖ్య మంత్రిచంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగాఅనంతపురం నగరం లోఅనాదలకు దివ్యంగులకు అన్నదానం చేశారు అనంతరం పిల్లలకు భోజనం వడ్డించి,పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జన్మదినాన్ని పురస్కరించుకుని, ముందస్తుగా సేవా కార్యక్రమాల్లో భాగంగా అనాధలకు,దివ్యాంగురాల్లకు సేవలు అందిస్తున్న సంస్థ ఛైర్మన్ శ్రీ రవికాంత్ రమణ వారి ధర్మపత్నీ పేరు మీద నడుపుతు, ఎనలేని విధంగా అనాధలకు అంధులకుమానసిక దివ్యాంగులుకు చేస్తున్న సేవలు చాలా సంతోషంగా ఉన్నాయన్నారు. సంపాదించిన డబ్బుతోపేదలకుఅండగా ఉంటూ, ఆర్థిక భరోసా ఇస్తూ, అనేక రకాల సేవలు చేస్తున్న రవికాంత్ రమణ కి ధన్యవాదాలు తెలిపారు. ఇలా సేవా స్ఫూర్తితో ముందుకు వచ్చి, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించిన పి 4 కార్యక్రమం ద్వారా వ్యవస్థలో ఉన్న పేదరికాన్ని రూపుమాపేందుకు ఆర్థికంగా స్థిరపడిన అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు

## జగ్గయ్యపేట గ్రంథాలయానికి నూతన శకం -- ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) కృషి





**ఎన్టీఆర్ డిస్టిక్ :** జగయ్యపేట్ట పట్టణంలోని న.జగ్గయ్యపేట ప్రజల అభివృద్ధి కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తున్న గౌరవ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఈరోజు జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎంఎస్ బేగ్ తో కలిసి జగ్గయ్యపేట గ్రేడ్--1 గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలో చదువుకుంటున్న విద్యార్థులతో నేరుగా మమేకమై వారి అవసరాలు, సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే , వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆధునిక స్టడీ చెయర్స్, సౌకర్యవంతమైన బల్లలు, శుద్ధమైన తాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు, జగ్గయ్యపేటలోనే మొదటిసారిగా అత్యాధునిక సాంకేతికతతో కూడిన ఏఐ డిజిటల్ లైబ్రరీగా అభివృద్ధి చేస్తామని ప్రకటించడం విశేషం. "విద్యార్థుల అభ్యాసానికి అత్యుత్తమ వాతావరణం కల్పించడం మా బాధ్యత" అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, గోపాలకృష్ణ, సొసైటీ చైర్పర్సన్ ధూళిపాళ లక్ష్మణరావు, కానూరు కిషోర్, మైనేని రాధా, సయ్యద్ అన్వర్, గంజిపల్లి కృష్ణ తదితర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన చిన్నా వాకింగ్ గ్రూప్ సభ్యులు





**ఎన్టీఆర్ డిస్టిక్ :** జగయ్యపేట్ట పట్టణంలోని న.తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా నియమితులైన జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ని జగ్గయ్యపేట పట్టణానికి చెందిన చిన్నా వాకింగ్ గ్రూప్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన చిన్న సమావేశంలో వాకింగ్ గ్రూప్ సభ్యులు కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. పార్టీ పట్ల, ప్రజల పట్ల తాతయ్య నిబద్ధత, కృషి, సేవా భావాన్ని కొనియాడుతూ పొలిట్ బ్యూరో సభ్యునిగా నియామకం జరగడం గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే, జగ్గయ్యపేట నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలు ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజల కోసం మరింత శక్తివంతంగా పని చేసి రాష్ట్ర రాజకీయాల్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిన్నా వాకింగ్ గ్రూప్‌కు చెందిన పలువురు సభ్యులు పాల్గొని తమ మద్దతు, అభిమానం వ్యక్తం చేశారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పై తప్పుడు ఆరోపణలు చేసి కన్న పై చిల్లకల్లు పోలీస్ స్టేషన్ లో స్థానిక నాయకులతో కలిసి ఫిర్యాదు చేసిన వైఎస్ఆర్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి గొర్రెపాటి బుల్లయ్







**ఎన్టీఆర్ డిస్టిక్** జగయ్యపేట్ట మండలం చిల్లకాల్లు గ్రామంలో ని ఈరోజు న ఇటీవల కాలవ వెంకటేశ్వరావు (కన్న) సోషల్ మీడియా మరియు ఇతర వేదికల ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పై తప్పుడు ప్రచారం నిర్వహిస్తూ, పార్టీ ప్రతిష్టను దెబ్బతీయడానికి కుట్రపూరితంగా వ్యవహరి స్తున్నారు. స్థానిక జనసేన పార్టీని అడ్డుపెట్టుకొని ఈ కన్న తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. తన్నీరు నాగేశ్వరరావు పై అసత్య ఆరోపణలు చేస్తూ పార్టీని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వైసిపి నేతలు. అవినీతి ఆరోపణలో ఉన్న కాలువ కన్నా అనే వ్యక్తి పై జగ్గయ్యపేట నియోజకవర్గంలో గతంలో ఎన్నో అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అలాంటి వ్యక్తి సోషల్ మీడియాలో తన్నీరు నాగేశ్వరావుపై అనుచిత వ్యాఖ్యలు,వ్యక్తిగత విమర్శలు చేయడం దారుణం. నియోజకవర్గం లో నాగేశ్వరావు ఆధ్వర్యంలో పార్టీ చాలా బలంగా ఉంది. పార్టీ శ్రేణులను బలహీనపరచడానికి చేస్తున్న కుట్రలో భాగమే ఈ విమర్శలు కన్నాపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ విధమైన నిరా ధార ఆరోపణలు ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి తప్పుడు ప్రచారాలను అరికట్టాలని పోలీస్ అధికారులను అభ్యర్థించారు, ప్రజలు కూడా ఇలాంటి అసత్య ప్రచారాలను నమ్మకుండా, నిజాలను తెలుసుకుని స్పందించాలని కోరారు. పాల్గొన్నవారు రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామల్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి శీలం మంగారావు, న్యాయవాది ఓర్సు వెంకటరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, పట్టణ కార్యదర్శి దార్ల ప్రసన్నకుమార్, కాపు నాయకులు బొచ్చు హరి, నాయకులు దొంగల జానకీ, గొళ్ళ రామకృష్ణ రామయ్య, ఉబ్బల రంగా, షేక్ లాల్ జాన్, తదితరులు.

## ఇండియన్ యాక్ట్స్ అవేర్నేస్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం







**ఏలూరు జిల్లా :**ఆగిరిపల్లి మండల కేంద్రము, జిల్లా పరిషత్తు హైస్కూల్ సమీపమున, మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ" ఇండియన్ యాక్ట్స్ అవేర్నేస్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అద్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు ఆధ్వర్యంలో" ఏర్పాటు చేసిన చలివేంద్రం, ఈదర జేడ్.పి.హేచ్. ప్రధానోపాధ్యాయురాలు, సందిపాము శారదా అజరయ్య, విశ్వభారతి నవోదయ సైనిక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సయ్యద్ లాల్ సాహెబ్, అఖిల భారత బహు జనులు సంక్షేమ సంఘం జాతీయ అద్యక్షుడులు మనవల ఆంజనేయులు, ప్రారంభోత్సవం చేశారు, అనంతరం క్రొత్త ఈదర మాజీ సర్పంచ్ బెక్కం రాజగోపాల రావు, సంస్థ ఆగిరిపల్లి మండల చైర్మన్ పలగాని పాపారావు, వైస్ చైర్మన్ బోడ్డు పుల్లయ్య, మజ్జిగ పంపిణి చెయ్యగా, ఈ సందర్భంగా" అతిదులు మాట్లాడుతూ, గడచిన 15 సం" నుండి అయ్యంకి సురేష్ బాబు వేసవి కాలంలో" చలివేంద్రం ఏర్పాటు చేసి ఎందరో ప్రయాణికుల దాహార్తిని చల్లని నీటితో తీర్చడం, ఎండకి అలసిన వారు విశ్రాంతి తీసుకొనుటకు షెల్టర్ ఏర్పాటు చేయుట ఏంతో అభినందనీయమని, కోట్లు ఆస్తులున్నా సాటి మనిషికి సహాయం చేయుట, సమాజం పట్ల శ్రద్ధ, ఉన్నవారు అరుదని, అను నిత్యం అయ్యంకి సురేష్ బాబు సమాజ శ్రేయస్సు కోరకు విద్య, యువతు సక్రమ మైన మార్గం, భారతీయ చట్టాలపై, సమాజ హితము కోరకు చేయుచున్న కృషి ఏనలేనిదని అన్నారు, ఈ కార్యక్రమంలో" ఆర్గనైజేషన్ గన్నవరం మండల చైర్మన్ మేట్లపల్లి సాంబయ్య, సి.పి.యం.నాయకులు, సత్తు కోటేశ్వరరావు, సంస్థ సభ్యులు, దినేష్, దోండపాటి కోటేశ్వరరావు, యలమర్తి భవానీ శంకర్, ప్రేమ్ నరసింహన్, అయ్యంకి యశ్వంత్ కుమార్, స్థానికులు పలగాని రాంబాబు, దేవరపల్లి రమేష్, నల్లూరి సునీత కుమారి, నానా రావు, కలపాల అజయ్, సయ్యద్ లాల్ మాస్టర్, తదితరులు పాల్గొన్నారు.

## చివరి శ్వాస వరకు పచ్చ కండువా దించని నాయకుడు హనుమంతరాయ చౌదరి

### ఉన్నం సంస్మరణ సభలో ఎమ్మెల్యే పరిటాల సునీతమంత్రి రాంప్రసాద్






**అనంతపురం :**ఉన్నం హనుమంతురాయ సభలో చౌదరిసంస్మరణ సభ లో మంత్రి తో కలసి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత పరిటాల రవి 20వర్ధంతులకు హాజరైన ఏకైక నాయకుడు హనుమంతరాయ చౌదరి అలాంటి నాయకుడు లేని లోటు పార్టీకి పూడ్చలేనిదన్న సునీత అభిప్రాయపడ్డారు పార్టీ ఆవిర్భావం నుంచి చివరి శ్వాస వరకు పచ్చ కండువా దించకుండా పనిచేసిన నాయకుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మాజీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఉన్నం హనుమంతరాయ చౌదరి సంస్కరణ సభలో ఆమె పాల్గొన్నారు. కళ్యాణదుర్గంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె హనుమంతరాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ మీ కుటుంబానికి ఎప్పటికీ అండగా ఉంటామని తెలియజేశారు. సంస్మరణ సభకు హాజరైన టిడిపి నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా పలుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హనుమంతరాయ చౌదరి పార్టీ ఆవిర్భావం నుంచి చివరి రోజు వరకు ఎన్నో సేవలందించారని గుర్తు చేశారు. ఒక నాయకుడు పార్టీ పట్ల ఎంత చిత్తశుద్ధిగా ఉండాలి అని చెప్పడానికి హనుమంతరాయ చౌదరే ఉదాహరణ అని అన్నారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘకాలం పాటు ఆయన పని చేశారని. తన సొంత ఖర్చులతో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారన్నారు. పరిటాల రవి మరణం తర్వాత కార్యకర్తలు చేసిన పోరాటంలో ఆయన కూడా ముందున్నారన్నారు. ఇప్పటివరకు జరిగిన పరిటాల రవి 20 వర్ధంతులకు హాజరైన ఏకైక నాయకుడు హనుమంతరాయచౌదరి మాత్రమేనని సునీత అన్నారు. ఎప్పుడు కనిపించినా ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ. ఒక కుటుంబ సభ్యుడిగా ఉండేవారన్నారు. తమ కష్టసుఖాల్లో ఎప్పుడు వెన్నంటే నిలిచారని. ఆయన లేని లోటు పార్టీకి మాత్రమే కాకుండా తమకు కూడా వ్యక్తిగతంగా ఎప్పటికీ నిలిచిపోతుందన్నారు. కళ్యాణదుర్గం ప్రాంతానికి ఎమ్మెల్యేగా విశేషమైన సేవలు అందించడమే కాకుండా భైరవాణి తిప్పకు హంద్రీనీవా నీరు అందించే ప్రాజెక్టు పనులు రావడంలో కాల్వ శ్రీనివాసులతో పాటు ఆయన కృషి ఎక్కువగా ఉందన్నారు. నేటి తరం కార్యకర్తలు, నాయకులు ఆయన్ని స్ఫూర్తిగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు.

## హనుమాన్ నగర్ వంతెన వద్ద వీరంకి పండు ఆధ్వర్యంలో, శనివారపు పేట గాలిగోపురం వద్ద వాసా సాయి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం.






**ఏలూరు జిల్లా :**బాటసారులకు దాహార్తిని తీర్చడం అభినందనీయం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన బడేటి చంటి, రెడ్డి అప్పల నాయుడు..ఏలూరు, ఏప్రిల్ 19:- వేసవి తాపం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చే ఉద్దేశ్యంతో 19 వ డివిజన్ హనుమాన్ నగర్ వంతెన వద్ద ఏలూరు జనసేన నగర అధ్యక్షులు వీరంకి పండు ఆధ్వర్యంలో, 26 వ డివిజన్ శనివారపుపేట గాలిగోపురం వద్ద జనసేన నాయకులు వాసా సాయి గారి ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు.. ఈ చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా టిడిపి అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి గారు, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జి రెడ్డి అప్పల నాయుడు గారు హాజరయ్యారు.. తొలుత వారిని శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన అనంతరం వారి చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు. గత 5 సంవత్సరాలుగా ప్రతి వేసవి కాలంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని వీరంకి పండు, వాసా సాయి తెలిపారు. ఈ సందర్భంగా బడేటి చంటి, రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ ప్రజలకు వేసవి వేడిమి కారణంగా కలిగే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని జనసేన ఆధ్వర్యంలో ఈరోజు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎండల తీవ్రత పెరుగుతున్న ఈ సమయంలో ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురౌతున్నారని పేర్కొన్నారు. పేద ధనిక తేడా లేకుండా ప్రతి ఒక్కరి దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి స్టాల్స్ ఎంతో ఉపయోగకరమన్నారు. నిత్యం రద్దీగా ఉండే హనుమాన్ నగర్ మరియు శనివారపు పేట ప్రాంతాల్లో ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న వీరంకి పండు, వాసా సాయి గారిని ప్రత్యేకంగా అభినందించారు.. మరీ ముఖ్యంగా శ్రామికులు, రైతు కూలీలు వంటి వర్గాలకు ఈ మజ్జిగ ఎంతో ఉపశమనం కలిగిస్తుందన్నారు. ప్రతిరోజూ ఎండలో కష్టపడే శ్రామికులు శారీరకంగా అలిసిపోయే పరిస్థితుల్లో ఈ మజ్జిగ వారికీ శక్తీనిచ్చి సేదతీరడానికి ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ూవీజ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, జనసేన రాష్ట్ర చేనేత వికాస విభాగ కార్యదర్శి దోనేపూడి లోవరాజు, రాష్ట్ర కమ్మ కార్పోరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నాయకులు నగిరెడ్డి కాశీ నరేష్, రెడ్డి గౌరీ శంకర్, సరిది రాజేష్, ఎట్రించి ధర్మేంద్ర, బోండా రాము నాయుడు,బొత్స మధు, జగపతి మనోహరం స్వామి, అచ్యుత్, కొండేటి రమేష్, గొడవర్తి నవీన్, బుద్ధా నాగేశ్వరావు, స్థానిక నాయకులు కొనికి మహేష్, దేవరపల్లి రత్నబాబు, టిడిపి నాయకులు వేమూరి శ్రీధర్, లంకపల్లి మాణిక్యాలరావు, చేకూరి గణేష్, సోమిశెట్టి రామ్మోహన్ రావు, బీజేపి నాయకులు గుమ్మడి చైతన్య, నడపాన దాన భాస్కర్ తదితరులు, భారీ సంఖ్యలో వీర మహిళలు, పలువురు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# పర్యావరణ పరిరక్షణకు చేయూతగా వాసవి ఆలయానికి స్టీల్ సామగ్రి విరాళం



**రాయికల్ ఏప్రిల్ 19:**రాయికల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంకు ఇటిక్యాల వాస్తవ్యులు, కీర్తిశేషులు చౌడారపు భూమయ్య--కిష్టాబాయి జ్ఞాపకార్థం వారి మనుమలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్టీల్ సామగ్రిని విరాళంగా అందజేశారు.దేవాలయంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ హిత చర్యలను ప్రోత్సహించేందుకు 100 స్టీల్ ప్లేట్లు , 50 స్టీల్ గ్లాసులు, 3 స్టీల్ టేబుళ్లు,1 బీరువాను సమర్పించారు.ఈ సందర్భంగా చౌడారపు రాజు--గంగాభవాని, చౌడారపు శ్రీధర్--అపర్ణ, చౌడారపు చంద్రశేఖర్--శ్వేత, చౌడారపు కిరణ్--పావని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, సమాజ సేవతో పాటు ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందన్నారు.దేవాలయ కమిటీ సభ్యులు దాతలను అభినందించి, వారి సేవాభావం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# మదర్ ఎడ్యుకేషన్ & రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ శ్రీమతి బొజ్జ సంధ్య రెడ్డి







**సూర్యాపేట జిల్లా** సూర్యాపేట మండలం బాలెంల గ్రామంలో మదర్ ఎడ్యుకేషన్ & రూరల్ డెవలప్మెంట్ సొసైటీ చైర్మన్ శ్రీమతి బొజ్జ సంధ్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళల కోసం ఉచిత టైలరింగ్ 45 రోజుల శిక్షణ శిబిరంలో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి శిక్షణ పొందుతున్న మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించడానికి ఇటువంటి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. టైలరింగ్ వంటి ఉపాధి ఆధారిత శిక్షణల ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందడమే కాకుండా కుటుంబ ఆర్థిక పరిస్థితులను కూడా మెరుగుపరచగలరని అన్నారు.ఈ శిక్షణ శిబిరాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, సంస్థ సభ్యులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి మరొకరికి తీవ్ర గాయాలు







**సూర్యాపేట రూరల్ :**సూర్యాపేట మండల పరిధిలోని కాసరాబాద్ రోడ్డులో విషాదకర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వడ్ల లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టర్ స్కూటీని ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, కాసరాబాద్ గ్రామానికి చెందిన కొల్లు సందీప్ (28) ఈ ప్రమాదంలో మృతి చెందాడు. సందీప్ వృత్తిరీత్యా ఎలక్ట్రిషన్‌గా పని చేస్తూ, పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది.ఈ ఘటనలో మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కావడంతో సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన ప్రదేశం కుసుమవారిగూడెం వద్ద వెల్డింగ్ షాప్ ముందు జరిగింది.మృతుడు సందీప్‌కు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. అతని మృతి కుటుంబాన్ని శోకసంద్రంలో ముంచింది.

# విధులకి హాజరు కాకుండా హాస్పిటల్ కి తాళాలు వేసిన తిరుమలగిరి పీహెచ్ వైద్య సిబ్బంది




**సూర్యాపేట జిల్లా 19:** తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో విధుల పట్ల నిర్లక్ష్యం గా సిబ్బంది ఉన్నారని,యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు, కందుకూరి అంబేద్కర్, అన్నారు.24 గంటలు ప్రజలకి అందుబాటులో ఉండాల్సిన స్టాఫ్ నర్సులు, సిబ్బంది హాస్పిటల్ కి తాళాలు వేయడం వలన ప్రజలు ఇబ్బంది పడుతున్నామని వాపోయారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకి అవసరమైన ఆరోగ్యం విషయం లో జాగ్రత్తలు తీసుకుంటున్న ఇలాంటి సిబ్బంది వలన ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురి అవుతున్నారని అధికారులుఇలా విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉన్న సిబ్బంది పై కఠినమైన చర్యలు తీసుకొని ప్రజల కి న్యాయం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో, ఎన్ ఎస్ యు ఐ సోషల్ మీడియా జిల్లా కోర్డినేటర్ గద్దల అందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

**రైతు సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం**

**ప్రభుత్వానికి నష్టం వచ్చినా రైతు నష్టపోవద్దన్నదే ప్రభుత్వ ఉదేశ్యం**

**రైతులకు మద్దతు ధర కల్పించేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**ప్రభుత్వ నిబంధనలు పాటించి రైతులు సహకరించాలి**

**కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ పథకం పేద ప్రజలకు ఉపయోగపడుతుంది**

**ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి**

**ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన ప్రతీ ఒక్కరూ ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలి**

**నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం**

**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**






**సూర్యాపేట మండలం :**సూర్యాపేట నియోజకవర్గ అభివృద్దే ఏకైక లక్ష్యంగా పని చేస్తున్నానని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.సూర్యాపేట పట్టణంలోని 8వ వార్డు(కుసుమవారిగూడెం) లో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి హాజరయ్యారు.ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రేవంత్ రెడ్డి గారు, కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తూ రైతు సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. 3లక్షల వరకు రుణ మాఫీ, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సహాయం, సన్నాలకు బోనస్, మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, వ్యవసాయ యాంత్రికరణకు 50సబ్సిడీ వంటి పథకాలను అమలు చేస్తూ రైతుకు అండగా నిలుస్తుందని తెలిపారు. రైతులు ఆర్థికంగా నష్టపోకూడదనే ఉదేశ్యంతో ప్రభుత్వమే మద్దతు ఇచ్చి దాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, ధాన్యం కొనుగోలు తో సీజన్ కు ప్రభుత్వానికి 5వేల కోట్ల నష్టం వస్తుందని అయినప్పటికీ రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు.రైతులు పంట అమ్మిన 3,4రోజులలోనే డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతాయాని అన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా దాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాలని సద్వినియోగం చేసుకొని మద్దతు ధరకు దాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించడం ద్వారా రెండు రకాల లాభాలు ఉన్నాయని మహిళా బాధ్యతగా పని చేస్తారని అలాగే ఉపాధి తో పాటు ఆదాయం వచ్చి మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడుతాయాని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి, పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి చింతమళ్ల రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్ రెడ్డి, పోతురాజు ఇందుశ్రీ, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నెల్లుట్ల లింగస్వామి, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండికత్తి వెంకటేశ్వర్లు , బండారి వెంకన్న, మద్దెబోయిన శ్రీనివాస్, వాజిద్ మియా, పడిదల రవి, 8వ వార్డు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగ లింగా రెడ్డి, వాళ్లపట్ల నాగయ్య, జూలకంటి నాగేందర్ రెడ్డి, వెన్న మధుసూదన్ రెడ్డి, వాళ్లపట్ల ఉపేందర్, బండారి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# నాదే భూమిని.. కోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోవాలి

**సూర్యాపేట జిల్లా 19:**నాగారం మండలం ఈటూరు గ్రామ పరిధిలోని ప్రగతి నగర్ సమీపంలో ఉన్న సర్వే నంబర్లు 125 నుంచి 130 వరకు ఉన్న సుమారు 20 ఎకరాల భూమిపై వివాదం మరింత ముదురుతోంది.బాధితురాలి భర్త మోహన్ రెడ్డి చేసిన ఆరోపణలు ఇప్పుడు సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ భూమి ఇప్పటికే కోర్టు పరిధిలో ఉండగా, ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా క్రయవిక్రయాలు కొనసాగుతున్నాయని ఆయన ఆరోపిస్తున్నారు. మొత్తం ఎనిమిది మందికి ఈ భూమిపై హక్కులు ఉన్నాయని, అందులో తనకు 5 ఎకరాల వాటా ఉందని తెలిపారు.అయితే తన భార్య సుమిత్రమ్మకు రావాల్సిన వాటాను పంచి ఇవ్వకుండా, ఆమె అన్నదమ్ములు తమ ప్రమేయం లేకుండా భూమిని విక్రయిస్తున్నారని మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఇక ముఖ్యంగా, కోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, వెంచర్లు ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఎలా మంజూరు చేశారనే అంశంపై ఆయన అధికారులను ప్రశ్నిస్తున్నారు. పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ




అధికారులు స్పందించలేదని కూడా ఆరోపించారు.మరోవైపు, కోర్టు ద్వారా తుదితీర్పు తమకు అనుకూలంగా వచ్చినప్పటికీ, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని బాధితుడు వాపోతున్నారు. అక్రమంగా జరుగుతున్న భూమి విక్రయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు



Ad-Interim injunction under Order 39 Rule 1 R/W Sec. 151 C.P.C.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE:AT SURYAPET.

( Dated this the 4th day of April,2012)

present: Sri V.Niranjan Rao,
B.Sc.,(Hons)M.A.,LL.M.,PGDCL
Senior Civil Judge.

I.A.NO. 224/2012
in
O.S.NO. 81/2012

Between:-

Poreddy Sumathamma w/o Mohan Reddy, age 65 yrs, occ: Agriculture, R/o H.NO.6-98/13 , Thirumala Hills, Malipuram of Thirumalgiri Mandal,Nalgonda District.

..Petitioner/Plaintiff.

And

1. Digireddy Megamala & others.

..Respondents/Defendants.

To:

1. Digireddy Megamala w/o narsimha Reddy, age 45 yrs, occ:House hold, R/o H.NO.1-6-316, Kandoji Bazar, Near Park Lane,Secunderabad.
2. Jinuga Jayamma W/o Malla Reddy age 62 yrs, occ: Agril. R/o H.NO.8-3-228/556,Rahamathnagar, Yousufguda, Hyderabad.
3. Ganta Bangaru Reddy S/o late Kondal Reddy, age 58 yrs, occ: Employee R/o A.P.S.P. 1st Battalion, quarter No.88, 110 Block, Yousufguda Police line, Hyderabad.
4. Ganta Somi Reddy S/o late Kondal Reddy, age 53 years, occ: Machine operator, Gold spot company, Moula Ali,Hyderabad.
5. Ganta Malla Reddy S/o late Konda Reddy age 48 yrs, occ: Machine operator, Gold spot company, Moulali, Hyderabad.
6. Ganta Aruna W/o late Yakub Reddy, age 41 yrs, occ: Agril. R/o Pittala Gopal Reddy, Seetharampuram village of Aswapuram Mandal, Khammam District.
7. Ganta Ravikiran Reddy S/o late Yakub Reddy age 22 years, Student C/o Pittala Gopal Reddy,Seetharampuram village of Aswapuram Mandal, Khammam District.
8. Ganta Kranthi Kiran Reddy S/o late Yakub Reddy age 20 yrs, Student C/o PittalaGopal Reddy,Seetharampuram village of Aswapuram Mandal, Khammam Dist.
9. Ganta Sujatha W/o late Sagar Reddy, age 40 yrs, occ: Agriculture R/o Pragathi nagar, Etoor village of Thirumalgiri Mandal.
10. Ganta Gopi Krishna Reddy S/o late Sagar Reddy age 21 years, occ: Agriculture,R/o Pragathinagar, Etoor village of Thirumalagiri Mandal.
11. Ganta Bhargavi late Sagar Reddy age 19 yrs, occ: Agril. R/o Pragathinagar, Etoor village, Thirumalgiri Mandal.

No. of Corrections
Examiner:
Copyist:

Upon motion made unto this Court by Sri T.Venugopal Rao, Advocate for the petitioner/Plaintiff, upon reading the plaint, Petition and affidavit filed herein and upon perusing the documents filed in support thereof and upon hearing the arguments of the counsel for petitioner/Plaintiff, the Court doth order and issued Ad-interim injunction order restraining the respondents/Defendants their servants, agents and men etc., from alienating the suit

# మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన పదో తరగతి స్నేహితులు

**శంకరపట్నం/ ఏప్రిల్19:**ఇటీవల మరణించిన ఎం.ఎ. వహీద్ కుటుంబాన్ని ఆయన చిన్ననాటి స్నేహితులు ఆదివారం తమ నివాసంలో పరామర్శించి,తమ వంతు సామాజిక బాధ్యతగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామ నివాసి ఎం.ఎ.వహీద్ ఇటీవల అకాల మరణం చెందడంతో ఆయన కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడింది.ఈ విషయం తెలుసుకున్న వహీద్ చిన్ననాటి స్నేహితులు 1994-95 పదో తరగతి బ్యాచ్ మానవత్వంతో స్పందించారు.తమ స్నేహితుడి జ్ఞాపకార్థం అతని కుటుంబానికి బాసటగా నిలవాలనే ఉద్దేశంతో, స్నేహితులందరూ కలిసి సేకరించిన నగదు 22 వేల రూపాయలు 1 క్వింటాల్ బియ్యాన్ని,మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కష్టకాలంలో తామున్నామంటూ ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో వహీద్ స్నేహితులు చీకట్ల రాజమౌళి,చీకట్ల సతీష్,మేడుదుల వెంకన్న మక్త సతీష్,ఎండి జహీర్,తుమ్మ సుధాకర్, కల్లూరి సబిత,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# శాట్ డీడీ అశోక్ కుమార్ కు అభినందన

**శంకరపట్నం/ ఏప్రిల్19:**పిన్న వయసులో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన గుగులోతు అశోక్ కుమార్ ను పలు క్రీడా సంఘాల బాధ్యులు ఘనంగా సన్మానించారు.గతంలో జిల్లా యువజన క్రీడాభివృద్ధి అధికారి పనిచేసిన అశోక్ కుమార్ కు ఇటీవల డిప్యూటీ డైరెక్టర్ గా పదోన్నతి లభించింది.ఆదివారం తాడికల్ గ్రామానికి విచ్చేసిన అశోక్ కుమార్ ను తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం, జిల్లా టగ్ ఆఫ్ వార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొరిమి సంతోష్,టగ్ ఆఫ్ అసోసియేషన్ బాధ్యులు బుద్ధార్థి సంపత్ లు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. కృషి, పట్టుదల, అంకితభావంతో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చని అశోక్ కుమార్ నిరూపించారని కొనియాడారు.యువ వయసులోనే ఈ స్థాయికి చేరుకోవడం ఎంతో గర్వకారణమని, క్రీడా రంగంలో ఆయన నాయకత్వం మరింత అభివృద్ధికి దోహదపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. యువత తమ లక్ష్యాల కోసం కష్టపడి ముందుకు



సాగాలని ఈ సందర్భంగా అశోక్ కుమార్ తెలిపారు.

# చెన్నైతో మ్యాచ్‌లో అరుదైన 'చెత్త' రికార్డులో చేరిన ఇషాన్ కిషన్!

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెన్నునొప్పి కారణంగా ఈ ఐపీఎల్ సీజన్‌కు దూరమైన విషయం తెలిసిందే. గత ఏడాది కాలంగా గాయంతో బాధపడుతున్న కమిన్స్, యాషెస్ సిరీస్ తో పాటు టీ20 ప్రపంచకప్ కూడా ఆడలేదు. దీంతో ఈ సీజన్ ఆరంభంలోనే సన్‌రైజర్స్ యాజమాన్యం నాయకత్వ బాధ్యతలను యువ వికెట్ కీపర్, బ్యాటర్ ఇషాన్ కిషన్‌కు అప్పగించింది.ప్రపంచకప్‌లో భారత జట్టు తరపున అద్భుత ప్రదర్శన కనబరిచి మంచి ఆత్మవిశ్వాసంతో ఉన్న జార్ఖండ్ ఆటగాడు ఇషాన్.. కమిన్స్ లాంటి దిగ్గజ ఆటగాడి స్థానాన్ని భర్తీ చేసే అతి పెద్ద బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. అనుభవలేమి ఉన్నప్పటికీ బలమైన జట్టును ముందుండి నడిపించే ప్రయత్నం చేస్తున్నాడు.

ప్రపంచకప్‌లో భారత జట్టు తరపున అద్భుత ప్రదర్శన కనబరిచి మంచి ఆత్మవిశ్వాసంతో ఉన్న జార్ఖండ్ ఆటగాడు ఇషాన్.. కమిన్స్ లాంటి దిగ్గజ ఆటగాడి స్థానాన్ని భర్తీ చేసే అతి పెద్ద బాధ్యతను తన భుజాలపై వేసుకున్నాడు. అనుభవలేమి ఉన్నప్పటికీ బలమైన జట్టును ముందుండి నడిపించే ప్రయత్నం చేస్తున్నాడు.

కెప్టెన్‌గా జట్టును బాగానే నడిపిస్తున్నప్పటికీ, ఇషాన్ కిషన్‌ను అదృష్టం ఏమాత్రం వరించడం లేదు. తాజా సీజన్‌లో ఆడిన 6 మ్యాచ్‌లలోనూ అతనికి టాస్ కలిసిరాలేదు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న ఆరో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోవడంతో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక కెప్టెన్‌గా తన తొలి 6 మ్యాచ్‌లలో వరుసగా 6సార్లు టాస్ ఓడిపోయిన ఏకైక నాయకుడిగా ఇషాన్ కిషన్ నిలిచాడు. నాణేన్ని గాల్లోకి ఎగరేసిన ప్రతిసారీ ఫలితం ప్రత్యర్థి కెప్టెన్లకే అనుకూలంగా రావడం గమనార్హం.కెప్టెన్‌గా జట్టును బాగానే నడిపిస్తున్నప్పటికీ, ఇషాన్ కిషన్‌ను అదృష్టం



ఏమాత్రం వరించడం లేదు. తాజా సీజన్‌లో ఆడిన 6 మ్యాచ్‌లలోనూ అతనికి టాస్ కలిసిరాలేదు. చెన్నై సూపర్ కింగ్స్ తో జరుగుతున్న ఆరో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోవడంతో ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక కెప్టెన్‌గా తన తొలి 6 మ్యాచ్‌లలో వరుసగా 6సార్లు టాస్ ఓడిపోయిన ఏకైక నాయకుడిగా ఇషాన్ కిషన్ నిలిచాడు. నాణేన్ని గాల్లోకి ఎగరేసిన ప్రతిసారీ ఫలితం ప్రత్యర్థి కెప్టెన్లకే అనుకూలంగా రావడం గమనార్హం.కొత్త కెప్టెన్ నేతృత్వంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో మిశ్రమ ఫలితాలను చవిచూస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్‌లో భారీ పరాజయాన్ని మూటగట్టుకుంది. ఆ మ్యాచ్‌లో ఇషాన్ అద్భుతంగా ఆడినప్పటికీ, ప్రత్యర్థి కేవలం 16 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ పై ఘన విజయం సాధించి తిరిగి పుంజుకుంది. హైదరాబాద్.

కొత్త కెప్టెన్ నేతృత్వంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ సీజన్‌లో మిశ్రమ ఫలితాలను చవిచూస్తోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన తొలి మ్యాచ్‌లో భారీ పరాజయాన్ని మూటగట్టుకుంది. ఆ మ్యాచ్‌లో ఇషాన్ అద్భుతంగా ఆడినప్పటికీ, ప్రత్యర్థి కేవలం 16 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్ పై ఘన విజయం సాధించి తిరిగి పుంజుకుంది. హైదరాబాద్.

తదుపరి మ్యాచ్ లలో లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్ చేతిలో వరుసగా ఓడిపోయి తడబడింది. అయితే ఐదో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ పై ఏకపక్ష విజయం సాధించి తిరిగి గెలుపు బాట పట్టింది. చెన్నైతో మ్యాచ్‌కు ముందు వరకు ఇషాన్ నాయకత్వంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 2 విజయాలు, 3 అపజయాలతో నిలిచింది. టాస్ పదే పదే ఓడిపోతున్నా కెప్టెన్‌గా అతని వ్యూహాలు బాగానే ఉన్నాయని క్రీడా విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు.

తదుపరి మ్యాచ్ లలో లక్నో సూపర్ జెయింట్స్, పంజాబ్ కింగ్స్ చేతిలో వరుసగా ఓడిపోయి తడబడింది. అయితే ఐదో మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ పై ఏకపక్ష విజయం సాధించి తిరిగి గెలుపు బాట పట్టింది. చెన్నైతో మ్యాచ్‌కు ముందు వరకు ఇషాన్ నాయకత్వంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ 2 విజయాలు, 3 అపజయాలతో నిలిచింది. టాస్ పదే పదే ఓడిపోతున్నా కెప్టెన్‌గా అతని వ్యూహాలు బాగానే ఉన్నాయని క్రీడా విశ్లేషకులు ప్రశంసిస్తున్నారు

# మారిన రూల్స్.. పాన్ కార్డ్ లేకుంటే ఈ పనులేవీ కావు

దేశంలో ఆర్థిక లావాదేవీలపై పర్యవేక్షణను మరింత కఠినతరం చేస్తూ ఆదాయపు పన్ను శాఖ కీలక మార్గదర్శకాలను అమలు చేస్తోంది. ఒకప్పుడు కేవలం పన్ను చెల్లింపుదారులకు మాత్రమే సంబంధించిన పాన్ కార్డు, ఇప్పుడు ప్రతి సాధారణ పౌరుడి ఆర్థిక జీవితంలో తప్పనిసరి పత్రంగా మారింది. బ్యాంకింగ్ నుంచి పెట్టుబడులు, ఆస్తుల కొనుగోలు వరకు ప్రతి ముఖ్యమైన లావాదేవీలో పాన్ కార్డు కీలక పాత్ర పోషిస్తోంది.ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం ఒక నిర్దిష్ట పరిమితిని మించిన లావాదేవీలకు పాన్ వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ద్విచక్ర వాహనాలు మినహా, కార్లు లేదా వాణిజ్య వాహనాల కొనుగోలు, విక్రయం వంటి లావాదేవీల్లో పాన్ అవసరం అవుతుంది. అలాగే ప్రాథమిక సేవింగ్స్ ఖాతా తప్ప ఇతర బ్యాంకు ఖాతాలు తెరవడం, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడానికి డీమ్యాట్ ఖాతా ప్రారంభించడం కూడా పాన్ లేకుండా సాధ్యం కాదు.

ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం ఒక నిర్దిష్ట పరిమితిని మించిన లావాదేవీలకు పాన్ వివరాలు తప్పనిసరిగా ఇవ్వాలి. ద్విచక్ర వాహనాలు మినహా, కార్లు లేదా వాణిజ్య వాహనాల కొనుగోలు, విక్రయం వంటి లావాదేవీల్లో పాన్ అవసరం అవుతుంది. అలాగే ప్రాథమిక సేవింగ్స్ ఖాతా తప్ప ఇతర బ్యాంకు ఖాతాలు తెరవడం, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టడానికి డీమ్యాట్ ఖాతా ప్రారంభించడం కూడా పాన్ లేకుండా సాధ్యం కాదు.ఇక విలాసవంతమైన జీవనశైలికి సంబంధించిన ఖర్చులపై కూడా ఈ నియమాలు వర్తిస్తున్నాయి. ఒకే బిల్లో రూ.50,000 కంటే ఎక్కువ మొత్తాన్ని హోటల్ లేదా రెస్టారెంట్‌లో నగదు రూపంలో చెల్లించినా, లేదా విదేశీ ప్రయాణం కోసం అంతకంటే ఎక్కువ విలువైన విదేశీ కరెన్సీ కొనుగోలు చేసినా పాన్ వివరాలు ఇవ్వాలి. అదనంగా, మ్యూచువల్ ఫండ్లు, డిబెంచర్లు లేదా బాండ్లలో రూ.50,000 కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టినప్పుడు కూడా పాన్ తప్పనిసరి అవుతుంది.ఇక విలాసవంతమైన జీవనశైలికి సంబంధించిన ఖర్చులపై కూడా ఈ






నియమాలు వర్తిస్తున్నాయి. ఒకే బిల్లో రూ.50,000 కంటే ఎక్కువ మొత్తాన్ని హోటల్ లేదా రెస్టారెంట్‌లో నగదు రూపంలో చెల్లించినా, లేదా విదేశీ ప్రయాణం కోసం అంతకంటే ఎక్కువ విలువైన విదేశీ కరెన్సీ కొనుగోలు చేసినా పాన్ వివరాలు ఇవ్వాలి. అదనంగా, మ్యూచువల్ ఫండ్లు, డిబెంచర్లు లేదా బాండ్లలో రూ.50,000 కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టినప్పుడు కూడా పాన్ తప్పనిసరి అవుతుంది.బ్యాంకింగ్ లావాదేవీల్లో కూడా ఈ నిబంధనలు మరింత స్పష్టంగా అమలవుతున్నాయి. ఒకే రోజులో రూ.50,000 కంటే ఎక్కువ నగదు జమ చేయడం, అదే మొత్తానికి డిమాండ్ డ్రాఫ్ట్ జారీ చేయడం, లేదా సంవత్సరానికి రూ.50,000 కంటే ఎక్కువ జీవిత బీమా ప్రీమియం చెల్లించడం వంటి సందర్భాల్లో పాన్ వివరాలు తప్పనిసరి. అంతేకాకుండా, డిజిటల్ వాలెట్లలో సంవత్సరానికి రూ.50,000 కంటే ఎక్కువ ఖర్చు చేసినా పాన్ అవసరం ఉంటుంది.

బ్యాంకింగ్ లావాదేవీల్లో కూడా ఈ నిబంధనలు మరింత స్పష్టంగా అమలవుతున్నాయి. ఒకే రోజులో రూ.50,000 కంటే ఎక్కువ నగదు జమ చేయడం, అదే మొత్తానికి డిమాండ్ డ్రాఫ్ట్ జారీ చేయడం, లేదా సంవత్సరానికి రూ.50,000 కంటే ఎక్కువ జీవిత బీమా ప్రీమియం చెల్లించడం వంటి సందర్భాల్లో పాన్ వివరాలు తప్పనిసరి. అంతేకాకుండా, డిజిటల్ వాలెట్లలో సంవత్సరానికి రూ.50,000 కంటే ఎక్కువ ఖర్చు చేసినా పాన్ అవసరం ఉంటుంది.భూమి లేదా ఇల్లు కొనుగోలు వంటి భారీ లావాదేవీల్లో కూడా పాన్ పాత్ర అత్యంత కీలకం. రూ.10 లక్షల కంటే ఎక్కువ విలువైన ఆస్తి కొనుగోలు లేదా విక్రయం, లేదా రూ.1 లక్ష కంటే ఎక్కువ విలువైన అన్‌లిస్టెడ్ షేర్ల కొనుగోలు వంటి సందర్భాల్లో పాన్ కార్డు లేకుండా ప్రక్రియ పూర్తికాదు. నిపుణులు చెబుతున్నదాని ప్రకారం, పాన్ కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదు, ప్రతి ఆర్థిక లావాదేవీని ట్రాక్ చేసే ప్రధాన సాధనం. సరైన అవగాహన లేకుండా పెద్ద మొత్తాల్లో నగదు లావాదేవీలు డి నోటీసులు రావచ్చు. అందుకే, ప్రతి భూమి లేదా ఇల్లు కొనుగోలు వంటి భారీ లావాదేవీల్లో కూడా పాన్ పాత్ర అత్యంత కీలకం. రూ.1 విలువైన అన్‌లిస్టెడ్ షేర్ల కొనుగోలు వంటి సందర్భాల్లో పాన్ కార్డు చెబుతున్నదాని ప్రకారం, పాన్ కార్డు కేవలం ఒక గుర్తింపు పత్రం మాత్రమే కాదు, ప్రతి ఆర్థిక లావాదేవీని ట్రాక్ చేసే ప్రధాన సాధనం. సరైన అవగాహన లేకుండా పెద్ద మొత్తాల్లో నగదు లావాదేవీలు చేయడం వల్ల, తరువాత పన్ను శాఖ నుండి నోటీసులు రావచ్చు. అందుకే, ప్రతి పౌరుడు తన పాన్ కార్డు యాక్టివ్‌గా ఉందో లేదో, అలాగే ఆధార్‌తో లింక్ అయిందో లేదో నిర్ధారించుకోవాలని సూచిస్తున్నారు.

# ఐపీఎల్‌లో సరికొత్త చరిత్ర.. ట్రావిస్ హెడ్ రికార్డును బద్దలు కొట్టిన ఆర్సీబీ స్టార్..!

ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో 17 బంతుల్లో 26 పరుగులు చేసిన టిమ్ డేవిడ్ తన ఐపీఎల్ కెరీర్ లో 1000 పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. కేవలం 560 బంతుల్లోనే ఈ ఘనత సాధించడం ద్వారా తన దేశానికే చెందిన స్టార్ ఆటగాడు ట్రావిస్ హెడ్ రికార్డును అతడు అధిగమించాడు. ట్రావిస్ హెడ్ ఈ రికార్డును చేరుకోవడానికి 575 బంతులు తీసుకున్నాడు. అయితే, కోల్‌కతా నైట్ రైడర్స్ మాజీ ఆల్ రౌండర్ ఆండ్రీ రస్సెల్ ఇప్పటికీ ఈ జాబితాలో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. తన విధ్వంసకర బ్యాటింగ్ శైలితో బౌలర్లకు చుక్కలు చూపించే రస్సెల్.. కేవలం 545 బంతుల్లోనే 1000 పరుగుల మార్కును అందుకున్నాడు. ఆర్సీబీ కే చెందిన మరో ఆటగాడు ఫిల్ సాల్ట్ కూడా 575 బంతుల్లో 1000 పరుగులు చేసి ఈ ఎలైట్ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు.ఐపీఎల్‌లో అత్యంత వేగంగా వెయ్యి పరుగులు చేసిన ఆటగాళ్లు:

545 బంతులు -- ఆండ్రీ రస్సెల్
560 బంతులు -- టిమ్ డేవిడ్
575 బంతులు -- ట్రావిస్ హెడ్
575 బంతులు -- ఫిల్ సాల్ట్
594 బంతులు -- హెన్రిచ్ క్లాసెన్
604 బంతులు -- వీరేంద్ర సెహ్వాగ్



నిరాశపరిచిన ఆర్సీబీ బ్యాటర్లు.. ఢిల్లీ కట్టుదిట్టమైన బౌలింగ్ఐపీఎల్ రెండు వేల ఇరవై ఆరు సీజన్‌లో అద్భుతమైన ఫామ్ లో ఉన్న డేవిడ్, ఆర్సీబీకి చివర్లో కీలకమైన పరుగులు అందిస్తున్నాడు. అయితే, ఢిల్లీ పై మాత్రం అతడు భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. మొదటి పది బంతుల్లో ఇరవై రెండు పరుగులు చేసి ఊపు మీద కనిపించినా, ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ బౌలింగ్‌లో మోసపోయాడు. బంతిని అంచనా వేయడంలో విఫలమై నటరాజన్ చేతికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. మరోవైపు బెంగళూరు బ్యాటర్లు కూడా ఆశించిన స్థాయిలో రాణించలేదు. విరాట్ కోహ్లీ త్వరగానే అవుట్ కాగా, ఓపెనర్ ఫిల్ సాల్ట్ అరవై మూడు పరుగులతో మెరుపులు మెరిపించాడు. కానీ, మిడిలార్డర్ వైఫల్యంతో ఆర్సీబీ నిర్ణీత ఇరవై ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి నూట డెబ్బై ఐదు పరుగులు మాత్రమే చేయగలిగింది. మిడిల్ ఓవర్లలో స్పిన్ ద్వయం కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్ పొదుపుగా బౌలింగ్ చేసి చెరో రెండు వికెట్లు పడగొట్టగా, డెత్ ఓవర్లలో పేస ఎంగిడి ఆర్సీబీని అద్భుతంగా కట్టడి చేశాడు.

# గృహ బీమా తీసుకోవడం మంచిదేనా..? ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి..?

చాలామంది తమ సొంతింటి కలను సాకారం చేసుకునేందుకు డబ్బులు పొదుపు చేసుకుంటూ ఉంటారు. తమ కష్టార్జితం మొత్తాన్ని కూడబెట్టుకుంటూ ఉంటారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణానికి అయ్యే మెటిరీయల్ ఖర్చులు పెరుగుతున్న క్రమంలో సొంతిల్లు నిర్మాణానికి అదనపు ఖర్చు అవుతుంది. దీంతో పొదుపు చేసుకున్న డబ్బులు సరిపోకపోవడం వల్ల బ్యాంకుల నుంచి హోమ్ లోన్లు తీసుకుంటున్నారు. హోమ్ లోన్లకు వడ్డీ రేటు చాలా తక్కువగా ఉంటుంది. దీంతో చాలామ oది ఈ లోన్లను తీసుకుంటూ ఉంటారు. అయితే హోమ్ లోన్ తీసుకున్నప్పుడు ఇంటికి బీమా తీసుకోవడం అవసరమా.. లేదా అనే విషయాలు తెలుసుకుందాం.హోమ్ ఇన్సూరెన్స్ ఎలా పనిచేసుంది..?గృహ బీమా అనేది చాలా ఉపయోగపడుతుంది. రుణ గ్రహీతకు ఏదైనా లపడకుండా ఇది కాపాడుతుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిగిలిన రుణాన్ని బీమా సంస్థ బ్యాంకులకు చెల్లిస్తుంది. దీని వల్ల ఈఎంఐ





చెల్లించే చింతను తొలగిస్తుంది. లోన్ తీసుకున్న వ్యక్తి చనిపోతే బీమా సంస్థ మిగిలిన హోమ్ భూకంపాలు లాంటి ప్రమాదాల వల్ల మీ ఇంటికి హాని జరిగితే బీమా వర్తిస్తుంది.ఎప్పుడు తీసుకోవాలి..?రుణ తీసుకున్న వ్యక్తి పేరుపై ఎలాంటి లైఫ్ ఇన్స్యూరెన్స్ లేని సమయంలో గృహ బీమా అనేది తీసుకోవాలి. ఒకవేళ రుణం పొందిన వ్యక్తికి జీవిత బీమా ఉంటే హోమ్ ఇన్స్యూరెన్స్ అనేది ముఖ్యం కాదు. ఇక మీ కుటుంబాన్ని మీరు ఒక్కరే పోషిస్తుంటే గృహ బీమా అనేది తీసుకోవాలి. ఇక గృహ బీమా ప్రీమియం విషయానికొస్తే.. ప్రీమియంను ఒకేసారి చెల్లిస్తారు. ఒక్కోసారి వార్షికంగా చెల్లిస్తారు. కొన్నిసార్లు బ్యాంకులు దీనిని గృహ రుణానికి జోడించి ఈఎంఐతో పాటు క్రమంగా చెల్లించేలా చేస్తాయి.

# ఐపీఎల్ 2026తో ఈ ముగ్గురు టీమిండియా ఆటగాళ్ల కెరీర్ క్లోజ్..

: క్రికెట్ పండుగ ఐపీఎల్ లో పోటీ ఎప్పుడూ తీవ్రంగానే ఉంటుంది. ఇక్కడ ప్రతిభ చూపిస్తేనే మనుగడ సాధ్యమవుతుంది. కానీ, గత కొంతకాలంగా పేలవమైన ఆటతీరు కనబరుస్తూ, తుది జట్టులో కనీస చోటు దక్కించుకోలేకపోతున్న ముగ్గురు భారత క్రికెటర్ల ఐపీఎల్ ప్రయాణం ఈ 2026 సీజన్ తర్వాత దాదాపు ముగిసినట్లేనని క్రీడా విశ్లేషకులు భావిస్తున్నారు. ఆ ముగ్గురు ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..1. మనీష్ పాండే: భారత మిడిలార్డర్ బ్యాటర్ మనీష్ పాండే ఐపీఎల్ కెరీర్ దాదాపు ముగింపు దశకు చేరుకుందనే చెప్పాలి. 2026 సీజన్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ ఇతడిని 75 లక్షల రూపాయలకు అట్టిపెట్టుకున్నప్పటికీ, తుది జట్టులో కనీసం ఆడే అవకాశం కల్పించడం లేదు. 36 ఏళ్ల ఈ వెటరన్ ఆటగాడు తన మునుపటి ఫామ్ కోల్పోవడమే ఇందుకు ప్రధాన కారణం అని స్పష్టమవుతోంది. వచ్చే సీజన్ నాటికి అతనికి 37 ఏళ్లు వస్తాయి. కుర్రాళ్ల రాకతో 2027 వేలంలో ఏ జట్టు కూడా ఇతని వైపు చూసే అవకాశం లేదు. ఇప్పటివరకు తన కెరీర్లో 174 మ్యాచ్‌లు ఆడిన పాండే, 29.42 సగటుతో 3942 పరుగులు మాత్రమే సాధించాడు. ఇందులో అతడి అత్యధిక స్కోరు 114 పరుగులు కాగా, 1 శతకం మరియు 22 అర్ధ శతకాలు ఉన్నాయి.2. ఇషాంత్ శర్మ: భారత



జట్టు వెటరన్ ఫాస్ట్ బౌలర్ ఇషాంత్ శర్మను ప్రస్తుత సీజన్ కోసం గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ 75 లక్షల రూపాయలకు రిటైన్ చేసుకుంది. కానీ, ఈ సీజన్లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్‌లో కూడా అతనికి మైదానంలోకి దిగే అవకాశం రాలేదు. మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, అశోక్ శర్మ వంటి పేసర్లతో గుజరాత్ బరిలోకి దిగుతుండటంతో, 37 ఏళ్ల ఇషాంత్ సేవలు ఆ జట్టుకు ఇక అవసరం లేదని తేలిపోయింది. వచ్చే ఏడాదికి 38 ఏళ్లు దాటే ఈ సీనియర్ బౌలర్‌ను కొనుగోలు చేసేందుకు రాబోయే వేలంలో ఎవరూ ఆసక్తి చూపించరు. తన సుదీర్ఘ కెరీర్‌లో 117 మ్యాచ్‌లు ఆడిన ఇషాంత్, కేవలం 96 వికెట్లు మాత్రమే పడగొట్టాడు.3. అజింక్య రహానే: పేలవమైన ఆటతీరుతో ఇప్పటికే జాతీయ జట్టుకు దూరమైన క్లాసిక్ బ్యాటర్ అజింక్య రహానే, ఇప్పుడు తన ఐపీఎల్ ప్రయాణాన్ని కూడా కష్టాల్లో పడేసుకున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 1.5 కోట్ల రూపాయల భారీ ధరకు ఇతడిని అట్టిపెట్టుకుంది. 2025 సీజన్ నుండి కోల్‌కతా జట్టుకు నాయకత్వం వహిస్తున్నప్పటికీ, బ్యాటర్‌గా మాత్రం దారుణంగా విఫలమయ్యాడు. ఈ 2026 సీజన్‌లో ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు ఆడిన రహానే.. వరుసగా 67, 8, 8ఠ, 41, 28, 0 పరుగులతో 30.40 సగటుతో కేవలం 152 పరుగులు మాత్రమే చేశాడు. రాబోయే వేలంలో ఈ పేలవ ప్రదర్శన ఆధారంగా అతన్ని ఏ జట్టూ తీసుకునే సాహసం చేయదు. తన కెరీర్‌లో మొత్తంగా 204 మ్యాచ్‌లు ఆడిన రహానే 30.49 సగటుతో 5184 పరుగులు సాధించాడు. అతడి అత్యధిక స్కోరు 105 పరుగులు కాగా, 2 శతకాలు, 34 అర్ధ శతకాలు నమోదు చేశాడు.

# అక్షయ తృతీయ.. బంగారం, వెండి ధరలు తగ్గాయా? పెరిగాయా?

బంగారం ధరలకు యుద్ధం సెగ గట్టిగానే తాకే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం నిలకడగా ఉన్న ధరలు భవిష్యత్తులో తీవ్ర ఊగిసలాట భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ప్రపంచ వృద్ధిలో మందగమనం, మారుతున్న ద్రవ్య విధాన అంచనాల నేపథ్యంలో 2026లో బులియన్ మార్కెట్లో అస్థిరంగానే ఉన్నాయని నిపుణులు వెల్లడిస్తున్నారు.ఏప్రిల్ 19వ తేదీన ఆదివారం సమాచారం ప్రకారం, దేశవ్యాప్తంగా అక్షయ తృతీయ వేడుకల నేపథ్యంలో బంగారం, వెండి ధరలు స్వల్ప మార్పులకు లోనయ్యాయి. అక్షయ తృతీయ కారణంగా బంగారం షాపులు మహిళలతో కిటకిటలాడుతాయి. ఈ రోజు బంగారం కొనుగోలు చేస్తే మంచిదని నమ్ముతుంటారు. అందుకే ఎంతో కొంత బంగారం కొనుగోలు చేయాలని భావిస్తుంటారు. ఇక మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పసిడికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుంటారు. మరి ఆదివారం దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ఉండవచ్చు.అదనపు ఛార్జీలు: పైన పేర్కొన్న ధరలు బులియన్ మార్కెట్ ధరలు మాత్రమే. మీరు నగలు కొనుగోలు చేసేటప్పుడు వీటికి +టా (3%), మేకింగ్ ఛార్జీలు (తరుగు)



అదనంగా ఉంటాయని గుర్తుంచుకోండి.

ధరల మార్పు: అంతర్జాతీయ పరిణామాలు, రలు ఎలా ఉన్నాయో చూద్దాం..అక్షయ తృతీయ ప్రభావం: పండుగ సీజన్ కావడంతో నగల దుకాణాల వద్ద రద్దీ పెరిగింది. డిమాండ్‌కు అనుగుణంగా ధరల్లో స్వల్ప హెచ్చుతగ్గులు ఉండవచ్చు.అదనపు ఛార్జీలు: పైన పేర్కొన్న ధరలు బులియన్ మార్కెట్ ధరలు మాత్రమే. మీరు నగలు కొనుగోలు చేసేటప్పుడు వీటికి +టా (3%), మేకింగ్ ఛార్జీలు (తరుగు) అదనంగా ఉంటాయని గుర్తుంచుకోండి.

ధరల మార్పు: అంతర్జాతీయ పరిణామాలు, డాలర్ విలువపై ఆధారపడి ధరలు రోజులో ఎప్పుడైనా మారవచ్చు. కొనుగోలు చేసే ముందు స్థానిక జ్యువెలరీ షాపులో ఒకసారి సరిచూసుకోవడం మంచిది.




## తిమ్మరాజుపల్లి టీవీ' రివ్యూ.. కిరణ్ అబ్బవరం నిర్మాతగా మాయ చేసాడుగా..!

కథ:తిమ్మరాజుపల్లి అనే ఒక మారుమూల గ్రామంలో జరిగే కథ ఇది. 90వ దశకంలో ఆ ఊరికి ప్రతీ జాతరకు ఓ టీవీని అద్దెకు తీసుకొచ్చి సినిమాలు చూపిస్తుంటాడు సతీష్ (సాయితేజ్). అలాంటిది ఆ ఊరికి మొదటిసారి టీవీ కొని తీసుకొస్తాడు రాజప్ప (ప్రదీప్ కొట్టే). అతడి చెల్లి శారద (వేదా జలంధర్)ను సతీష్ ప్రేమిస్తుంటాడు. కానీ అది రాజప్పకు నచ్చదు. అదే సమయంలో ఆ టీవీ చుట్టూ ఊరి జనాల భావోద్వేగాలు, వారి జీవితాలు ఎలా ముడిపడి ఉన్నాయి అనేది ప్రధానాంశం. ఊళ్లో అందరూ ఆ టీవీ దగ్గరే చేరి వినోదాన్ని పొందుతున్న సమయంలో, అనూహ్యంగా ఆ టీవీ విషయంలో ఒక పెద్ద గొడవ జరుగుతుంది. అసలు ఆ టీవీ వల్ల వచ్చిన సమస్య ఏంటి? ఆ గొడవకు కారణం ఎవరు? ఈ క్రమంలో ఆ ఊరి ప్రజల మధ్య ఎలాంటి ఎమోషనల్ సంఘటనలు చోటు చేసుకున్నాయి, ఆ సమస్యను ఎలా పరిష్కరించారు అనేదే ఈ చిత్ర కథ.

కథనం:దర్శకుడు వి. మునిరాజు ఎంచుకున్న పాయింట్ చాలా చిన్నదైనా, దాని చుట్టూ అల్లిన డ్రామా ప్రేక్షకులను 90ల నాటి నాస్టాల్జియాలోకి తీసుకెళ్తుంది. అయితే సినిమా ప్రారంభం చాలా నెమ్మదిగా సాగుతుంది. మొదటి భాగం మొత్తం పాత్రల పరిచయం, చిత్తూరు గ్రామీణ వాతావరణం, అక్కడి ప్రజల అమాయకత్వం, వారి మధ్య ఉండే పట్టింపులు, చిన్న చిన్న తగాదాలు, లవ్ ట్రాకులతోనే నిండిపోతుంది. ప్రధాన కథలోకి వెళ్లడానికి చాలా సమయం తీసుకోవడం వల్ల ఫస్ట్ హాఫ్ కాస్త సాగదీసినట్లు అనిపిస్తుంది. బలమైన సంఘర్షణ లేకపోవడం వల్ల కథనం కాస్త మెల్లగా సాగుతున్న భావన ప్రేక్షకుడికి కలుగుతుంది. కానీ పల్లెటూరి ఎమోషన్స్ అయితే ఎక్కడా మిస్ చేయలేదు దర్శకుడు మునిరాజ్. ఇంటర్వెల్ నుంచి కథనం మారిపోయింది.. ద్వితీయార్థంలో సినిమా అసలు వేగం పుంజుకుంటుంది. టీవీ చుట్టూ జరిగే మిస్టరీ, ఆ తప్పు ఎవరు చేశారు అనే కోణంలో సాగే కథనం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తుంది. పల్లెటూరి వాతావరణంలో ఒక చిన్న సమస్య ఎంత పెద్ద ఎమోషనల్ డ్రామాకు దారి తీస్తుందో దర్శకుడు చాలా సహజంగా చూపించాడు. సెకండ్ హాఫ్‌లో దర్శకుడు రాసుకున్న స్క్రీన్ ప్లే గ్రిప్పింగ్‌గా సాగుతుంది. ముఖ్యంగా క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషనల్ సన్నివేశాలు, అన్ని లాజికల్ పాయింట్స్ ను టచ్ చేస్తూ ఇచ్చిన ముగింపు కథనానికి పెద్ద బలాన్నిచ్చాయి. ఫస్ట్ హాఫ్‌లోని లోపాలను సెకండ్ హాఫ్ చాలా వరకు కవర్ చేసిందని చెప్పాలి. ఓవరాల్‌గా ఎమోషన్స్, ట్విస్టులతో సినిమా బాగానే ముందుకెళ్లింది.నటీనటులు:ఈ సినిమాలో దాదాపు అందరూ కొత్తవారే అయినా ఎక్కడా ఆ ఫీలింగ్ రానివ్వలేదు. హీరోగా సాయి తేజ్, హీరోయిన్‌గా వేద జలంధర్ తమ పరిధి మేరకు చాలా బాగా నటించారు. సాయి తేజ్ పల్లెటూరి యువకుడిగా, ఎమోషనల్ సీన్స్‌లో సహజంగా కనిపించాడు. ప్రదీప్ కొట్టే, స్వాతి కరిమిరెడ్డి, అమ్మ రమేష్ తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు. నటీనటులందరూ చిత్తూరు యాసలో అద్భుతంగా నటించకుండా తమ పరిధిలో అద్భుతంగా చేశారు.టెక్నికల్ టీం:టెక్నికల్‌గా ఈ సినిమాకు పల్లెటూరి వాతావరణాన్ని అద్భుతంగా కళ్లకు కట్టింది. అక్షయ్ రామ్ కెమెరా పనితనం సినిమా మూడ్‌కు తగ్గట్టుగా చాలా నేచురల్‌గా ఉంది. కిరణ్ అబ్బవరం లాంటి హీరో నిర్మాతగా మారి తన ప్రొడక్షన్‌లో ఇలాంటి ఒక ప్రయోగాత్మక రూరల్ డ్రామాను ఎంచుకోవడం అభినందించదగ్గ విషయం. ఖర్చు తక్కువే అయినా మేకింగ్ క్వాలిటీ విషయంలో ఎక్కడా రాజీ పడలేదు. మునిరాజు దర్శకత్వం కూడా మెప్పించింది.


## వరుస ఫ్లాపులు.. అయినా తగ్గని క్రేజ్.

అందం అభినయం ఉన్న అదృష్టం లేని భామలు టాలీవుడ్ లో చాలా మంది ఉన్నారు. ఆ లిస్ట్ లో మొదటి వారసులో ఉంటుంది నిధి అగర్వాల్. ఈ అందాల భామ బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చిన విషయం తెలిసిందే. తొలి సినిమా నాగ చైతన్యతో చేసింది.

తెలుగులో వరుసగా సినిమాలు చేసిన ఈ అమ్మడు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ బ్యూటీ. నటనతోనే కాదు గ్లామర్ పరంగానూ మెప్పించింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న నిధి అగర్వాల్ కు హిట్స్ మాత్రం అంతగా పడలేదు.

తెలుగులో వరుసగా సినిమాలు చేసిన ఈ అమ్మడు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ బ్యూటీ. నటనతోనే కాదు గ్లామర్ పరంగానూ మెప్పించింది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న నిధి అగర్వాల్ కు హిట్స్ మాత్రం అంతగా పడలేదు.ప్రస్తుతం ఈ అమ్మడు వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. మొన్నటివరకు టాలీవుడ్ సినిమాలో మెరిసిన ఈ భామ. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. ఇటీవలే రెండు పాన్ ఇండియా సినిమాలు చేసింది ఈ అందాల భామ. ప్రస్తుతం ఈ అమ్మడు వరుస సినిమాలు చేస్తూ దూసుకుపోతుంది. మొన్నటివరకు టాలీవుడ్ సినిమాలో మెరిసిన ఈ భామ. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. ఇటీవలే రెండు పాన్ ఇండియా సినిమాలు చేసింది ఈ అందాల భామ. ఇటీవలే ఈ ముద్దుగుమ్మ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా నిరాశపరిచింది. అలాగే ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా చేసింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది.

ఇటీవలే ఈ ముద్దుగుమ్మ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన హరిహరవీరమల్లు సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా నిరాశపరిచింది. అలాగే ప్రభాస్ నటించిన రాజా సాబ్ సినిమాలో హీరోయిన్ గా చేసింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ బ్యూటీ మాస్ రాజా రవితేజ కొత్త సినిమాలో ఎంపికైనట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇరుముడి సినిమా తర్వాత గోపిచంద్ మలినేనితో ఓ సినిమా చేస్తున్నారు రవితేజ. ఆ సినిమా కోసం నిధి అగర్వాల్ పేరును పరిశీలిస్తున్నట్టు టాక్ వినిపిస్తుంది. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ బ్యూటీ మాస్ రాజా రవితేజ కొత్త సినిమాలో ఎంపికైనట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇరుముడి సినిమా తర్వాత గోపిచంద్ మలినేనితో ఓ సినిమా చేస్తున్నారు రవితేజ. ఆ సినిమా కోసం నిధి అగర్వాల్ పేరును పరిశీలిస్తున్నట్టు టాక్ వినిపిస్తుంది.



## స్టార్ హీరో ఇంటికి కోడలిగా క్రేజీ హీరోయిన్.



కళ్యాణి ప్రియదర్శన్.. ఈ ముద్దుగుమ్మ అక్కినేని అఖిల్ హీరోగా నటించిన హలో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యింది. ఈ సినిమా నిరాశపరిచింది కానీ.. కళ్యాణి తన నటనతో, అందంతో ఆకట్టుకుంది. ఈ అమ్మడి నటనకు మంచి మార్కులు పడ్డాయి. హలో సినిమా తర్వాత సాయి ధరమ్ తేజ్ చిత్రలహరి సినిమాతో ఆకట్టుకుంది. చిత్రలహరి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత శర్వానంద్ తో రణరంగం అనే సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది.

హలో సినిమా తర్వాత సాయి ధరమ్ తేజ్ చిత్రలహరి సినిమాతో ఆకట్టుకుంది. చిత్రలహరి సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత శర్వానంద్ తో రణరంగం అనే సినిమాలో నటించింది. కానీ ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ప్రస్తుతం ఈ చిన్నది మలయాళంలో సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. తెలుగులో మంచి అవకాశం వస్తే చేయడానికి రెడీగా ఉంది. తెలుగులో కళ్యాణి సినిమా చేసి దాదాపు 6 ఏళ్లు అవుతుంది. సినిమా ఇండస్ట్రీలో 8 ఏళ్లుగా యాక్టివ్ గా ఉంది కళ్యాణి ప్రియదర్శన్.


ప్రస్తుతం ఈ చిన్నది మలయాళంలో సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది. తెలుగులో మంచి అవకాశం వస్తే చేయడానికి రెడీగా ఉంది. తెలుగులో కళ్యాణి సినిమా చేసి దాదాపు 6 ఏళ్లు అవుతుంది. సినిమా ఇండస్ట్రీలో 8 ఏళ్లుగా ఈ క్రమంలోనే కళ్యాణి తల్లి లిజి లక్ష్మి సోషల్ మీడియాలో పూజ చేస్తున్న ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు. కాగా ఓ నెటిజన్ కళ్యాణి – ప్రణవ్ పెళ్లి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని కామెంట్ చేశాడు. దానికి ఆమె రిప్లే ఇస్తూ అవన్నీ అబద్ధపు వార్తలు అని తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే కళ్యాణి తల్లి లిజి లక్ష్మి సోషల్ మీడియాలో పూజ చేస్తున్న ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు. కాగా ఓ నెటిజన్ కళ్యాణి – ప్రణవ్ పెళ్లి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని కామెంట్ చేశాడు. దానికి ఆమె రిప్లే ఇస్తూ అవన్నీ అబద్ధపు వార్తలు అని తేల్చి చెప్పారు. యాక్టివ్ గా ఉంది కళ్యాణి ప్రియదర్శన్.ఇదిలా ఉంటే కళ్యాణి ప్రియదర్శన్, హీరో మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ మోహన్ లాల్ తో ప్రేమలో ఉంది అంటూ వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఇద్దరూ కలిసి కొన్ని సినిమాల్లో నటించారు. దాంతో ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకుంటారని వార్తలు పుట్టుకొచ్చాయి. ఇదిలా ఉంటే కళ్యాణి ప్రియదర్శన్, హీరో మోహన్ లాల్ తనయుడు ప్రణవ్ మోహన్ లాల్ తో ప్రేమలో ఉంది అంటూ వార్తలు తెగ చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఇద్దరూ కలిసి కొన్ని సినిమాల్లో నటించారు. దాంతో ఈ ఇద్దరూ ప్రేమలో ఉన్నారని త్వరలోనే పెళ్లి చేసుకుంటారని వార్తలు పుట్టుకొచ్చాయి. ఈ క్రమంలోనే కళ్యాణి తల్లి లిజి లక్ష్మి సోషల్ మీడియాలో పూజ చేస్తున్న ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు. కాగా ఓ నెటిజన్ కళ్యాణి – ప్రణవ్ పెళ్లి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని కామెంట్ చేశాడు. దానికి ఆమె రిప్లే ఇస్తూ అవన్నీ అబద్ధపు వార్తలు అని తేల్చి చెప్పారు. ఈ క్రమంలోనే కళ్యాణి తల్లి లిజి లక్ష్మి సోషల్ మీడియాలో పూజ చేస్తున్న ఫోటోలను పంచుకున్నారు. ఈ ఫోటోలకు నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేశారు. కాగా ఓ నెటిజన్ కళ్యాణి – ప్రణవ్ పెళ్లి కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం అని కామెంట్ చేశాడు. దానికి ఆమె రిప్లే ఇస్తూ అవన్నీ అబద్ధపు వార్తలు అని తేల్చి చెప్పారు.

## విజయ్ దేవరకొండ కొత్త సినిమా షూరు



ఇండియన్ సినిమాను గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లేందుకు తనదైన ముందడుగు వేశారు హీరో విజయ్ దేవరకొండ. హాయ్ నాన్న ఫేమ్ డైరెక్టర్ శౌర్యువ్ తో విజయ్ దేవరకొండ చేస్తున్న హ్యూజ్ గ్లోబల్ ప్రాజెక్ట్ ఈ రోజు అఫీషియల్ గా అనౌన్స్ చేశారు. ఇంటర్నేషల్ టెక్నీషియన్స్ ఈ మూవీకి వర్క్ చేస్తుండటం విశేషం. వైరా బ్యానర్ నిర్మిస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ అనౌన్స్ మెంట్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ సినిమా మీద హై ఎక్స్ పెక్టేషన్స్ క్రియేట్ చేస్తోంది. విజయ్ దేవరకొండ, డైరెక్టర్ శౌర్యువ్ సినిమాకు హౌస్ ఆఫ్ ది డ్రాగన్, ఫాల్ ఔట్ వంటి హాలీవుడ్ చిత్రాలకు పనిచేసిన అలెజాండ్రో మార్టినెజ్ డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గాడ్స్ ఆఫ్ ఈజిప్ట్, బ్యాట్ మ్యాన్ ఫరెవర్, స్నోపియర్సర్ చిత్రాల వీఎఫ్ఎక్స్ సూపర్ వైజర్ ఎరిక్ డస్ట్ ఈ మూవీకి పనిచేస్తున్నారు.యానిమల్, ఓం శాంతి ఓం వంటి చిత్రాలకు పనిచేసిన సురేష్ సెల్వరాజన్ ఈ సినిమా ప్రొడక్షన్ డిజైనర్ గా వ్యవహరిస్తున్నారు. పలు సూపర్ హిట్ చిత్రాల కంపోజర్ హేషమ్ అబ్దుల్ వాహెబ్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇండియన్ సినిమాకు గ్లోబల్ స్థాయి క్రేజ్ తీసుకురావడంలో వారణాసి, రాకా చిత్రాల్లా విజయ్ శౌర్యువ్ మూవీ కూడా ప్రయత్నిస్తోంది.ఈ రోజు రిలీజ్ చేసిన వీడీ శౌర్యువ్ మూవీ పోస్టర్ లో విజయ్ దేవరకొండ చేతిలో నాలుగు పెట్ డాగ్స్ ను తీ వెనక ఏడుగురు వ్యక్తులు వివిధ రకాల ఆయుధాలు చేపట్టి రావడం ఆసక్తి కలిగిస్తోంది. 'ఇప్పుడు కనిపించే కోపమంతా ఒకప్పటి ప్రేమ' అంటూ పోస్టర్ పై రాసిన క్యాప్షన్ క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. మైథాలజికల్ యూనివర్స్ బ్యాక్ డ్రాప్ లో రూపొందనున్న ఈ సినిమా ఒక కొత్త ప్రపంచాన్ని ప్రేక్షకులకు చూపించనుంది.

## ఆ స్టార్ వేసుకుంటే బట్టలకే అందం వస్తుంది



సుమారు రెండు దశాబ్దాల అనుభవం ఉన్న ప్రియా పాటిల్.. రణవీర్ సింగ్, రణబీర్ కపూర్, సచిన్ టెండూల్కర్ వంటి దిగ్గజాలకు స్టైలింగ్ చేసినప్పటికీ, బిగ్‌బీతో తన ప్రయాణం కెరీర్‌లోనే అత్యంత గొప్ప మలుపు అని చెబుతున్నారు. అమితాబ్ బచ్చన్ వంటి గ్లోబల్ ఐకాన్‌తో పనిచేయడం ఒక అరుదైన గౌరవమని ప్రియా పాటిల్ అన్నారు. దశాబ్దాల కాలంగా పరిశ్రమలో ఉన్నప్పటికీ, ఆయనలో ఉన్న పని పట్ల నిబద్ధత, క్రమశిక్షణ నేటికీ అజేయంగా ఉన్నాయని ఆమె ప్రశంసించారు."ఆయన కేవలం ఒక లెజెండ్ మాత్రమే కాదు, ప్రతి విషయంలోనూ ఆయన పాటించే ఖచ్చితత్వం అద్భుతం. ముఖ్యంగా దుస్తుల విషయంలో ఆయన చూపే శ్రద్ధ, ఆ వృత్తి పట్ల ఆయన ఇచ్చే గౌరవం నన్ను ఎంతగానో ప్రభావితం చేశాయి" అని ఆమె ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆయనలో మారని ఆ అభిరుచి తనను ఒక డిజైనర్‌గా మరింత ఆలోచనాత్మకంగా మార్చిందని ఆమె వివరించారు.ఆ మనిషే బట్టలకు అందం!సాధారణంగా మంచి బట్టలు వేసుకుంటే మనిషి అందంగా కనిపిస్తారని అంటారు. కానీ ప్రియా పాటిల్ మాత్రం అమితాబ్ విషయంలో దీనిని మరోలా చూస్తారు. "బట్టలు మనిషిని తయారు చేయవు; ఆ మనిషే బట్టలకు నిండుతనాన్ని, అందాన్ని తెస్తారు. బిగ్‌బీ విషయంలో ఇది అక్షరాల నిజం" అని ఆమె పేర్కొన్నారు. ఆయన వ్యక్తిత్వం, హుందాతనం ఆయన ధరించే ప్రతి దుస్తువును ఒక ట్రెండ్‌గా మారుస్తాయి. కేబీసీ వేదికపై ఆయన ధరించే విభిన్నమైన సూట్లు, స్టైలిష్ బంధ్‌గళాలు, క్లాసిక్ యాక్సెసరీలు దేశవ్యాప్తంగా ఫ్యాషన్ ప్రియులను ఆకర్షిస్తున్నాయి. ఆయన ఎనర్జీ లెవెల్స్ అన్–మ్యాచబుల్ అని, ఆయన ధరించే దేనికైనా తనదైన శైలిలో ప్రాణం పోస్తారని ప్రియా కొనియాడారు.డిజైనర్ ఆలోచనా ధోరణిఅమితాబ్ బచ్చన్ స్టైలింగ్ బాధ్యత తీసుకున్న తర్వాత ప్రియా తన డిజైన్ ఫిలాసఫీని కూడా మార్చుకున్నారు. ఆయన ప్రయాణంలో భాగం కావడం వల్ల ప్రతి సృష్టిలోనూ మరింత ఖచ్చితత్వం, స్థిరత్వం ఉండాలని ఆమె గ్రహించారు.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com